# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 9-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 4 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### కుప్పకూలిన అమెరికా స్టాక్ మార్కెట్

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.

# రూ. 2,243 కోట్లు

## 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి విరాళాలు

- అన్ని పార్టీలకు వచ్చిన విరాళాలు రూ. 2,544 కోట్లు
- ఒక్క బీజేపీకే 88 శాతం విరాళాలు
- రూ. 281 కోట్లతో రెండో స్థానంలో కాంగ్రెస్



న్యూఢిల్లీ,ఏప్రిల్8,(నిజం చెపుతాం) 2023-24 ఆర్థిక సంవత్సరానికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రూ. 2,243 కోట్ల విరాళాలు స్వీకరించింది. అసోసియేటెడ్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) జాతీయ పార్టీలు ఆ ఆర్థిక సంవత్సరంలో పొందిన విరాళాల వివరాలను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అత్యధిక విరాళాలు పొందిన పార్టీగా నిలిచింది. అన్ని జాతీయ పార్టీలకు కలిపి మొత్తం రూ. 2,544.28 కోట్ల విరాళాలు అందాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ. 12,547 కోట్లుగా నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన విరాళాలలో బీజేపీ వాటా 88 శాతంగా ఉంది. రూ. 281 కోట్ల విరాళాలతో కాంగ్రెస్ పార్టీ రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ, సీపీఎం, నేషనల్ పీపుల్స్ పార్టీలు ఉన్నాయి. తమకు ఎలాంటి విరాళాలు అందలేదని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ప్రకటించింది.

## తెలుగు రాష్ట్రాల్లో ఆ ఘనత సాధించింది టీడీపీ,

# బీఆర్ఎస్ పార్టీలే: కేటీఆర్

- తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ, బీఆర్ఎస్ లు మాత్రమే 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నాయన్న కేటీఆర్
- అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించుకుంటున్నామని వెల్లడి
- కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ ఆలోచిస్తున్నారని మండిపాటు

హైదరాబాద్,ఏప్రిల్8,(నిజం చెపుతాం) తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ తర్వాత అతి పెద్ద పార్టీ బీఆర్ఎస్ అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నది టీడీపీ, బీఆర్ఎస్ లే అని చెప్పారు. అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు వరంగల్ లో జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో 1,200 ఎకరాల్లో పార్కింగ్ తో పాటు బహిరంగసభకు ఏర్పాట్లు జరుగుతున్నాయని కేటీఆర్ చెప్పారు. 3 వేల బస్సులు ఇవ్వాలని ఆర్టీసీని కోరామని... ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించిందని తెలిపారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఈ సమావేశం అతిపెద్ద సమావేశం అవుతుందని చెప్పారు. బహిరంగ సభ తర్వాత కార్యకర్తలు, విద్యార్థుల సభ్యత్వాలను నమోదు చేస్తామని తెలిపారు. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుందని



చెప్పారు. సభ్యత్వ నమోదు తర్వాత పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని తెలిపారు. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను వేసుకుంటామని... ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తలకు శిక్షణ సమావేశాలు ఉంటాయని కేటీఆర్ చెప్పారు. 12 నెలల పాటు ప్రతి నెల ఒక్కొక్క కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

## ఏపీలో ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై

# అవగాహన కార్యక్రమం

- ఇంటింటికీ మన మిత్ర
- వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం
- ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించనున్న సచివాలయ సిబ్బంది
- పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా కలెక్టర్లకు అప్పగింత



అమరావతి,ఏప్రిల్8,(నిజం చెపుతాం) ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ విధానం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విధానాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమం చేపట్టనున్నారు.

## ఎంపీలతో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా

# ఓటు వేయించారు

### - కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

- త్వరలో జరగబోయే సమావేశానికి రేవంత్ రెడ్డి, కేటీఆర్ కలుసుకునే ప్లాన్ చేస్తున్నారు
- కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతోంది రేవంత్ రెడ్డేనని విమర్శ
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కోసం కేటీఆర్ పోటీలో నిలపలేదని విమర్శ

వరుస ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదు

హైదరాబాద్,ఏప్రిల్8,(నిజం చెపుతాం) డీలిమిటేషన్ పై హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలుసుకునేందుకు పథకం రచించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కేటీఆర్ జైలుకు వెళ్లకుండా రక్షించేది రేవంత్ రెడ్డేనని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చెన్నైలో జరిగిన సమావేశానికి వీరిద్దరు హాజరయ్యారని గుర్తు చేశారు. త్వరలో మరోసారి సమావేశమయ్యేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. వీరిద్దరు కలిసి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్



ఎంపీలతో ఓటు వేయించారని బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇద్దరు కలిసి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేటీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిని పోటీలో నిలపలేదని అన్నారు.

## ఆధార్ బయోమెట్రిక్ వ్యవస్థనే ఏమార్చుతున్న

# హైటెక్ ముఠా గుట్టురట్టు

- ఆధార్ బయోమెట్రిక్ వివరాల తారుమారు
- 12 రాష్ట్రాల్లో నెట్ వర్క్
- నిందితులను అరెస్ట్ చేసిన యూపీ పోలీసులు

ఏప్రిల్8,(నిజం చెపుతాం) ఆధార్ కార్డుదారుల బయోమెట్రిక్ వివరాలను తారుమారు చేస్తున్న హైటెక్ ముఠాను ఉత్తరప్రదేశ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠా 12 రాష్ట్రాల్లోని 1,500 మందికి పైగా ఆధార్ కార్డుల బయోమెట్రిక్ డేటాను తారుమారు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సంభాల్ ఎస్పీ కృష్ణ కుమార్ బిష్ణోయ్, ఏఎస్పీ అనుకృతి శర్మ ఆధ్వర్యంలో సైబర్ టీమ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించి నలుగురు కీలక నిందితులను అరెస్టు చేసింది. నిందితులు యూఐడీఏఐ వ్యవస్థలోని లొసుగులను ఉపయోగించుకుని అక్రమంగా వివరాలు మార్చేందుకు ఏజెంట్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నారని పోలీసులు తెలిపారు. బదాయూన్‌కు చెందిన ఆశిష్ కుమార్, ధర్మేందర్ సింగ్, రౌనక్ పాల్, అమ్రోహాకు చెందిన కాసిం హుస్సేన్‌లను అరెస్టు చేశారు. వీరంతా 20 ఏళ్ల వయస్సు వారేనని పోలీసులు తెలిపారు. నిందితులపై ఆధార్ చట్టం, ఐటీ చట్టం 2016, పాస్‌పోర్ట్ చట్టం 1967లోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ ముఠా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో 200 నుంచి 300 మంది రిటైలర్లతో ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసింది.

## వాలంటీర్ వ్యవస్థ ఉన్నట్టు

# అధికారికంగా ఆధారాలు లేవు

- వాలంటీర్ వ్యవస్థ గురించి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
- వాలంటీర్ వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వం వద్ద ఒక్క డాక్యుమెంట్ కూడా లేదన్న పవన్
- జీతాలు ఎలా ఇచ్చారో కూడా తెలియడం లేదన్న పవన్
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

గత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను దిక్కు తోచని స్థితిలోకి నెట్టివేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా చేశారని చెప్పారు. దాంతో, కేబినెట్ లో మంత్రి నారా లోకేశ్ తో చర్చించే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు. వాలంటీర్లకు గత ప్రభుత్వం జీతాలు ఎలా ఇచ్చిందో కూడా తెలియడం లేదని... జీతాలు ఎలా ఇచ్చారో వాలంటీర్ నాయకులను అడిగి తెలుసుకోవాలని ప్రజలకు



సూచించారు. దుంబ్రిగూడ మండలం కురిడి గ్రామం రచ్చబండలో పవన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# వక్ఫ్ సవరణ చట్టం అమల్లోకి వచ్చింది...

- పార్లమెంటులో ఇటీవలే పాసైన వక్ఫ్ సవరణ బిల్లు
- రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో చట్టంగా మారిన బిల్లు
- ఈరోజు నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్

వక్ఫ్ సవరణ చట్టం-2025 అమల్లోకి వచ్చింది. ఈ చట్టానికి సంబంధించిన బిల్లు ఇటీవల పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. దీనిని అమల్లోకి తీసుకువస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంటు ఉభయ సభల నుంచి ఆమోదం పొందిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారింది. ఈ చట్టాన్ని నేటి నుంచి అమల్లోకి తీసుకువస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా తెలియజేసింది. మరోవైపు, ఈ వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి మొత్తం 15 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు ఈ నెల 16న విచారణ చేపట్టనుంది. కేంద్ర ప్రభుత్వం కూడా కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దని సుప్రీంకోర్టును కోరింది.

## ఆరెస్సెస్ సిద్ధాంతాలు పటేల్ భావజాలానికి వ్యతిరేకం

- జాతీయ నాయకులపై బీజేపీ, ఆరెస్సెస్ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపణ
- ఆరెస్సెస్ సిద్ధాంతాలు పటేల్ భావజాలానికి వ్యతిరేకమన్న ఖర్గే
- దేశంలో ప్రాథమిక సమస్యల నుంచి దృష్టిని మరల్చుతున్నారని ఆరోపణ

స్వాతంత్ర్య సమరంలో ఏమాత్రం పాలుపంచుకోని వారు ఇప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసులమని చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దేశం కోసం పోరాడిన జాతీయ నాయకులపై బీజేపీ, ఆరెస్సెస్ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఆరెస్సెస్ సిద్ధాంతాలు పటేల్ భావజాలానికి వ్యతిరేకమని వ్యాఖ్యానించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశం కోసమే పని చేస్తోందని, అలాంటి పార్టీకి దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ చేయని వారు ఇప్పుడు తమ పార్టీని అంతం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పటేల్, నెహ్రూ కలిసి దేశం కోసం పనిచేశారని ఖర్గే అన్నారు. వారి మధ్య మంచి సంబంధాలు ఉండేవని, నెహ్రూ అన్ని విషయాలపైనా పటేల్ సలహాలు తీసుకునేవారని అన్నారు. సలహాల కోసం స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారని, పటేల్ సౌలభ్యం కోసం సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారని తెలిపారు. అలాంటి గొప్ప నాయకులపై బీజేపీ, ఆరెస్సెస్ దుష్ప్రచారం చేస్తున్నాయని ఖర్గే మండిపడ్డారు.

# నాసా స్పేస్ కాంపిటీషన్లో న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్ ఏప్రిల్ 8 ( నిజం చెపుతాం ) నకిరేకల్ పట్టణములో గల న్యూ విజన్ స్కూల్లో జరిగిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అశోక్ కుమార్ మాట్లాడుతూ నాసా వారు నిర్వహించిన స్పేస్ కాంపిటీషన్లో తమ పాఠశాలకు చెందిన మొత్తం 33 మంది విద్యార్థులు నాసా నుండి ప్రశంస పత్రాలు బహుమతులు గెలుపొందారని తెలియజేశారు తమ పాఠశాలలో చదువుతున్న ఎనిమిదవ తరగతి 9వ తరగతి విద్యార్థులు మొత్తం నాలుగు గ్రూపులుగా విడిపోయి నాలుగు నెలల పాటు జరిగిన ఈ స్పేస్ కాంపిటీషన్లో మొత్తం నాలుగు ప్రాజెక్టులు 1 స్పేస్ డెబ్రిస్ 2 ట్రాఫిస్ట్3 లైఫ్ ఇన్ స్పేస్ 4 స్పేస్ ఆర్కిటెక్టర్ ట్రాఫిక్ మీద విద్యార్థులు వారి రీసెర్చ్ నాసా కు పంపించడం జరిగింది ఈ నాసా సైన్స్ ప్రాజెక్ట్ రూపొందించడంలో సైన్స్ ఉపాధ్యాయులు గైడులుగా వ్యవహరించారు మొత్తం 33 మంది విద్యార్థులు వివిధ అంశాలలో నాసా వారిచే సత్కరించబడ్డారు ఇది తమ పాఠశాలకు ఎంతో గర్వకారణం గా ఉందని పాఠశాల తెలియజే శారు ఈ గొప్ప విజయాన్ని సాధించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### - కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు కుక్కల నరసింహ్మా

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్8,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు కుక్కల నరసింహ్మా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్క దాన్ని అమలుపరుస్తూ ముందుకు వెళ్తోంది అని తెలియజేశారు.మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారమతో గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించే విధంగా నిరంతరము కృషి చేస్తూ ఉన్నారు.మహాలక్ష్మి పథకం,గృహ జ్యోతి పథకం,రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నబియ్యం పంపిణీ,తెల్ల రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు,ఇలాంటి సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ దేనిని చెప్పారు.బీసీలకు విద్య ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు మొదలైన పథకాలు అమలుపరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





యాదగిరిగుట్ట,ఏప్రిల్8 (నిజంచెపుతాం) ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయిలయ్య మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. మాసాయిపేట నా సొంత గ్రామం లాంటిది,వ్యవసాయం చేసిన ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా ఉండాలని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.రైతులు అమ్మిన మూడు రోజుల్లోనే వారి ఖాతా లోకి, డబ్బులు జమ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు.ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బంది పడద్దని రైతులకు ఈ ప్రభుత్వం పెద్దపీట పెద్దపీట వేస్తుందన్నారు.మాసాయిపేట గ్రామానికి చెరువులోకి నీరు తీసుకొని రాలేదని ప్రతిపక్షాలు చిల్లర మల్లర రాజకీయాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని. ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, తాహసీల్దార్ దేశ్య నాయక్, మండల వ్యవసాయ అధికారి సుధారాణి, ఏఈఓ ప్రణయ్ రెడ్డి,పీఏసీఎస్ సీఈవో ఆంజనేయులు మరియు డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్

నాంపల్లి,ఏప్రిల్8,(నిజం చెపుతాం):తెలంగాణ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికై నిన్న అసెంబ్లీ లో శాసన మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన శంకర్ నాయక్ ని ఈ రోజు వారి నివాసంలో కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు జగన్ యాదవ్.ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్,డి సి సి అధ్యక్షులుగా జడ్పీటీసీ గా ఎంపీపీగా కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న నాయకుడిని గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ గొప్పదనం కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకుని పని చేసిన కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది అనడానికి శంకర్ నాయక్ గారి ఎన్నికే నిదర్శనం అన్నారు.అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన శంకర్ నాయక్ ఎమ్మెల్సీగా నియామకం అవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.సన్మానించి వారిలో టి పి సి సి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేశ్ నాయక్ ఎంపీటీసీ వెంకటేశ్,నాగరాజు యాదవ్,సీతారాం నాయక్,తదితరులు,పాల్గొన్నారు.





# మద్యం విక్రయ దుకాణంలో చోరీ

చింతపల్లి ఏప్రిల్ 08 (నిజం చెపుతాం) చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న దుర్గా వైన్స్ లో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పైకప్పు ద్వారా ప్రవేశించి నగదు మరియు మద్యం బాటిల్లను దొంగలించినారు. వాటి విలువ మొత్తం 15వేల రూపాయలు వరకు ఉండును అని తెలియజేయడం జరిగింది. గడిగ రాజు అను దుర్గా వైన్స్ యొక్క క్యాషియర్ గా పనిచేస్తుండగా తాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ ఎస్సై బి యాదయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.



# బీజేపీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం





### -కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
### -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్

రాజపేట,ఏప్రిల్8(నిజంచెపుతాం) భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాజపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్రకార్య వర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా పార్టీ ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని పోరాడి ఈ రోజు దేశంలో అధికారంలో ఉంది అంటే కేవలం కార్యకర్తల కృషి వల్లే అని తెలిపారు, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడ అధికారంలోకి రావడం కాయం అని భాషా భావం వ్యక్తం చేశారు.కార్యకర్తలు కేంద్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ జిల్లా కో కన్వీనర్ కాయితీ బాల్ రెడ్డి, మండలం కన్వినర్ మెందు భగవాన్ రెడ్డి,కో కన్వినర్ ముత్యం రాజు,జిల్లా కౌన్సిల్ మెంబర్ వీరయ్య,దాచేపల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు శీలం పాపిరెడ్డి, బూరుగు శేఖర్ రెడ్డి,ఎర్రగొకుల వినోద్,సాధనబోయిన శంకర్, రామచంద్రం,నగేష్,ప్రసాద్,కాకల్ల నవీన్,మహిళ నాయకురాలు రాణి,కొల్లూరి రమేష్,శివ కుమార్,గణేష్ నాయక్,పోచయ్య,బొంగోని నర్సయ్య,భీమాగాణి శివ, బూరెళ్ల శ్రీనివాసు,రవికుమార్,మల్లేష్ మరియు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ.. నిరుపేదల పాలిట వరం

### -యాస నరసింహారెడ్డి

చౌటుప్పల్,ఏప్రిల్ 8 (నిజం చెపుతాం):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల ప్రచార కార్యదర్శి యాస నరసింహారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొందూరు గ్రామంలోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా యాస నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్లరేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించారన్నారు.ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని,అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఉచితంగా పంపిణీ జరుగుతుందని,నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాకిటి వెంకట్ రెడ్డి, పోలబోయిన ఐలయ్య, గుండెబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేద,ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం





### -జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 17 వేల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ
### - ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తాం
### -పేద,ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది
### - భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 08(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని 32వ వార్డు తారక రామ నగర్ లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,పేద దళిత కుటుంబానికి చెందిన గజ్జల పుష్పలత ఇంటిని వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ అందిస్తున్న ఉచిత సన్న బియ్యం భోజనం చేశారు.ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్నీ తీసుకొచ్చిందని,పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద,ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. పేద కుటుంబానికి చెందిన కుటుంబంలో ఒక్క మనిషికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు వెళ్లాలనదే ప్రభుత్వం యొక్క ఉద్దేశం అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పేద కుటుంబం అయిన పుష్పలత ఇంట్లో భువనగిరి శాసన సభ్యులతో కలిసి భోజనం చేయడం జరిగిందన్నారు.జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 17 వేల మంది రేషన్ కార్డు లబ్ధి దారులకు ఈ సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం వచ్చాక ప్రతి పేద కుటుంబం సంతృప్తిగా కడుపు నిండా తింటున్నామని పుష్పలత సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఇంట్లో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని, అభివృద్ధి సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ ఎండి.అవేస్ చిస్తీ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్,యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు నరేష్, చిక్కుల వెంకటేశం,తంగళ్ళపల్లి రవి కుమార్,మజహార్ ఇలియాస్,సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్,సివిల్ సప్లై అధికారి వనజ,సంబంధిత ప్రభుత్వ అధికారులు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పేదలకు సన్నబియ్యం పంపిణీ

### - యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి

డిండి (గుండ్ల పల్లి)ఏప్రిల్8, నిజంచెపుతాం:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదలకు సన్నబియ్యం కార్యక్రమాన్ని నేడుడిండి ( గుండ్ల పల్లి )మండల పరిధిలోని ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీ లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మి తిరుపతి మరియు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దె ల శ్రీనివాస్ పాల్గొని. లబ్ధిదారులకు సన్నబియ్యం అందించడం జరిగింది.అలాగే ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ పథకం పేదలకు ఒక వరం లాంటిదని, ఈ పతకాన్నిముఖ్యమంత్రి రేవత్ రెడ్డి చొరవతో మరెక్కడా లేని విధంగా మన తెలగాణలో అమలు చేయడం జరిగిందని అన్నారు.

# బియ్యం దొంగ కారు కూతలు మానుకోవాలి

### - ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర

మచిలీపట్నం,ఏప్రిల్8,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.బియ్యం దొంగ పేర్ని నాని రాష్ట్ర ప్రభుత్వం పై ఇష్టారాజ్యంగా విమర్శిస్తున్నాడని,అర్హతలేని వ్యక్తి ఆరోపణలు చేయటం సిగ్గు చేటని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర విమర్శించారు.పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పేదల బియ్యాన్ని బొక్కిన వ్యక్తి పేర్ని నాని అని,అటువంటి వ్యక్తి ప్రభుత్వ మద్యం విధానాలపై విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందని విస్మయం వ్యక్తం చేశారు.అసలు మద్యం విధానంలో అవినీతి జరిగిందే వైసిపి ప్రభుత్వంలోనే కదా దానిని పేర్ని నాని మర్చి పోయినట్లుందని ఎద్దేవా చేశారు.అంతే కాకుండా ప్రభుత్వ మద్యం షాపుల్లో అక్రమ మద్యాన్ని అమ్ముకొని జేబులు నింపుకున్న ఘనులు వైసిపి నాయకులు అని దుయ్య బట్టారు.వీరి అవినీతి బాగోతంపై కూటమి ప్రభుత్వం సిట్ దర్యాప్తు ప్రారంభించగానే తాడేపల్లిలో ఫైల్స్ దగ్ధం అయ్యాయని గుర్తు చేశారు. అప్పుడే ప్రజలకు అర్థం అయ్యిందని,వైసిపి ప్రభుత్వం ఎంత దొంగల దోపిడీ చేసిందో అని అన్నారు.రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చిన ఘనులు వైసిపి నేతలు కాదా అని సూటిగా ప్రశ్నించారు.ఎక్కడ చూసినా గంజాయి అమ్మకాలే జరిగేవని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం అమ్మకాలు పారదర్శకంగా కొనసాగిస్తున్నామని,ఈ విషయంలో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేదని స్పష్టం చేశారు.ఇకపోతే అవినీతికి మరోపేరు మాజీ మంత్రి పేర్ని నాని అని,అటువంటి



వ్యక్తి మద్యం విధానాలపై ఆరోపణలు చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.పేదల కోసం ఉంచిన బియ్యాన్ని అడ్డగోలుగా బొక్కేసిందే కాకుండా 8,400 బస్థాల బియ్యాన్ని కాకినాడ పోర్టు ద్వారా అక్రమ రవాణా చేసిన ఘనుడు పేర్ని నాని కాదా అని నిలదీశారు.అటు వంటి వ్యక్తి నిన్నటి వరకు కనపడకుండా పోయాడని,ఇప్పుడు తగుణమ్మా అంటు వచ్చి ప్రభుత్వం పై ఇష్టారాజ్యంగా విమర్శలు చేస్తున్నాడని ధ్వజ మెత్తారు.ఎవరో వ్రాసిన స్క్రిప్టులు చదవటం మానుకోవాలని సూచించారు.కనిపించని బియ్యం బస్తాలుకు ఫైన్ కడితే సరిపోదని,పాపాల చిట్టా అంతా త్వరలో బయట పడుతుందని అప్పుడు ప్రజల ముందు దోషిగా నిలపెడ తామనీ తేల్చి చెప్పారు.ఈ సమావేశంలో ఆర్టీసి రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా ,తదితరులు పాల్గొన్నారు

# రాజానగరం నియోజకవర్గం పల్లెలకు రహదారి కళ..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 8 : "పల్లె పండుగ"తో వేగంగా రోడ్ల నిర్మాణం జరిగి ప్రగతి పథంలో పయనిస్తున్న రాజానగరం నియోజకవర్గం. మలిదశలో మరిన్ని సిమెంట్ రోడ్లు....ఆనందం వ్యక్తం చేస్తున్న పలు గ్రామాల ప్రజలు నియోజకవర్గంలో పలు గ్రామాల మధ్య దారులను అనుసంధానం చేస్తూ భారీగా నిర్మాణం కానున్న సిమెంట్ రోడ్లు..ఎమ్మెల్యే లక్ష్యంలో భాగంగా త్రితగతిన నిర్మాణం పూర్తి చేసుకోనున్న పల్లె పండుగ రోడ్లు.శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక శ్రద్ధ , కృషి సమర్థవంతమైన నాయకత్వానికి ప్రజల నుండి ప్రశంసలు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కిలోమీటర్ల మేర నిర్మాణం పూర్తిచేసుకున్న సిమెంట్ %ఽ% తారు రోడ్లు. కొత్త రోడ్లకు శంకుస్థాపనతో పల్లెల్లో పండుగ వాతావరణందశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటూ వారి చిరకాల వాంఛ కొత్త రోడ్ల నిర్మాణంతో ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా "పల్లె పండుగ వారోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించనున్న గ్రామీణ రహదారులను...... రాజానగరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రగతి ప్రదాత , ప్రజా నాయకుడు, ప్రియతమ శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ లి .....అనేక దశాబ్దాలుగా సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు గ్రామాల మధ్య ఉన్న రహదారులకు శాశ్వతంగా విముక్తి కల్పిస్తూ........... భారీ స్థాయిలో అనేక గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతూ.... 09-4-2024 (బుధవారం) ఉదయం 9:00 గంటల నుండి పలుచోట్ల సిమెంట్ రోడ్లకు శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ శంకుస్థాపన చేయనున్నారు....ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి , రాజానగరం




నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ శ్రీ నీరుకొండ వీరన్న చౌదరి , రాజమహేంద్రవరం జనసేన పార్టీ నగర అధ్యక్షులు శ్రీ యర్నాగుల శ్రీనివాస్ మరియు "నా సేన కోసం నా వంతు" కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి , ఎన్ డి ఏ జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొనుదురు.కావున నియోజకవర్గంలో ఉన్న జనసేన, టీడీపీ, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, సిమెంట్ రోడ్డు నిర్మాణం కానున్న ఆయా గ్రామాల ప్రజలు, ప్రింట్ %ఽ% ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పాల్గొని ఈ శంకుస్థాపన కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి ..

# పేదలపై అదనపు భారం మోపొద్దు..

### - గ్యాస్, పెట్రోల్ ధరల పెంపుపై ఎమ్మెల్సీ తోట మండపాటు

కోనసీమ జిల్లా మండపేట నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 8 :పెరిగిన గ్యాస్ పెట్రోలు ధరల పెంపుపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండిపడ్డారు. గ్యాస్ సిలిండర్‌పై రూ. 50, పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ. 2 పెంచిన నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ధరల పెంపు పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు అనూహ్యంగా పెరిగాయన్నారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ. 900 నుంచి రూ. 950కి పెరిగిందని సాధారణంగా ఒక కుటుంబం నెలకు ఒక సిలిండర్ వినియోగిస్తే, సంవత్సరానికి రూ. 600 అదనంగా ఖర్చవుతోందన్నారు. ఇదిలా ఉంటే పెట్రోల్ ధర లీటరుకు రూ. 2 పెరిగి రూ. 107కి చేరింది. ఒక వ్యక్తి నెలకు సగటున 50 లీటర్ల పెట్రోల్ వాడితే, నెలకు రూ. 100ని, సంవత్సరానికి రూ. 1,200 అదనపు భారం పడుతుందన్నారు. ఈ రెండింటిని కలిపితే ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి రూ. 1,800 భారమవుతోందని వివరించారు.ఒకవైపు పక్క సంపద సృష్టిస్తామని బాకాలు ఊదుతున్న కూటమి ప్రభుత్వం ఈ విధంగా ప్రజల నెత్తిన గుదిబండ మోపడం సరికాదన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెంపుతోను, పనులు లేక కొట్టుమిట్టాడుతున్న పేద మధ్యతరగతి ప్రజలపై పెంచిన పెట్రోల్



గ్యాస్ ధరలు మరోసారి నడ్డి విరగొట్టాయని విమర్శించారు. ఇలా ఇష్టానుసారం ప్రతిదానిపై టాక్స్ లు వేసి ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయడం ఎంతమాత్రం సమంజసం కాదని హితవు పలికారు. నెలసరి ఆదాయం రూ. 15,000 ఉండే కుటుంబానికి ఈ ఖర్చులు 1% కంటే ఎక్కువగా పడుతున్నాయి. ఇది వారి గడిపే జీవన విధానాన్నే మార్చేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని తోట త్రిమూర్తులు డిమాండ్ చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెబుతున్న కూటమి ప్రభుత్వం ఈ విధమైన ఇబ్బందులకు గురి చేస్తే ప్రజలందరూ సహించరన్న విషయాన్ని గుర్తించాలని హెచ్చరించారు.

# 356 సర్వే నెంబర్ గల భూములకు పట్టాలు పాస్ బుక్స్ ,ఇవ్వాలి

### - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జి నాగయ్య

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 8(నిజం న్యూస్)లింగగిరి లో వేసిన గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జి నాగయ్య అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో తాహసీల్దార్ ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య పాల్గొని మాట్లాడుతూ చెన్నారావుపేట మండలం పరిధిలో ఉన్నటువంటి చెన్నరావుపేట నెంబర్ వన్ కాలనీ, ఖాదర్ పేట, జోజిపేట , లో ఉన్న 356 సర్వేనెంబర్ గల భూములకి పట్టాదారు పాస్ బుక్స్ ఇవ్వాలని గత 50 సంవత్సరాల నుండి రైతులు భూమిపై కాస్తు చేసుకుంటున్నప్పటికిని ఇప్పటివరకు రైతులకు పట్టాదార్ పాస్ బుక్కులు ఇవ్వకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు భూములకు పట్టాలేక , రైతుబంధు ,రైతు భరోసా రుణమాఫీ, క్రాఫ్ లోన్లు , రావడం లేదని అని మండిపడ్డాడు 1971లో ఇందిరాగాంధీ హయాంలో రైతులకు బావులు తవ్వించి, ఎడ్ల బండ్లు ఇచ్చారని 1991, 2001, 2005 ఈ యొక్క భూములు అసైన్డ్ చేయబడ్డాయని అన్నారు .తరవాత లావుని



పట్టాగా ఉన్నాయని అన్నారు అలాగే లింగగిరి లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేసిన గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసం పెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి, పరికి మధుకర్, చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్, ఏరియా కమిటీ సభ్యులు బిల్లా భూపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అబ్బ దాసి అశోక్, చేనురు యాకయ్య, రాజు, మొర్రి శ్రీను,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పోస్టరు ఆవిష్కరణ

### - జిల్లా కలెక్టర్ షణ్మొహన్ సగిలి

కాకినాడ, ఏప్రిల్ 8 (నిజం ప్రతినిధి):కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పదాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పోస్టరును మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడి.రామారావు, పదాల ఛారిటబుల్ ట్రస్ట్ సీఈవో పి.సూర్య ప్రసాద్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పిల్లల భద్రత, రక్షణ మనందరి బాధ్యత అని ప్రతి పాఠశాల, కళాశాల, హాస్టల్స్, ఇంట్లో పిల్లలు క్షేమంగా ఉండాలన్నారు. కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పదాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒకటి నుంచి ఏడో తరగతి విద్యార్థినిలకు ప్రైవేట్ పార్ట్స్, సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్, సేఫ్టీ రూల్స్, బుల్లియింగ్, పోక్సో చట్టం, ఇంటర్నెట్ సేఫ్టీ



వంటి అంశాలను పర్సనల్ సేఫ్టీ ఎడ్యుకేషన్ మాడ్యూల్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# కోటగుళ్లలోని మరుగుదొడ్లను వెంటనే ప్రారంభించాలి

### - బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్.

జయశంకర్ భూపాలపల్లి, ఘనపురం (నిజం చెపుతాం) ఏప్రిల్ 8: భూపాలపల్లి జిల్లా, ఘనపురం మండల కేంద్రంలోని కోటగుళ్లలో టూరిజం ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లను వెంటనే ప్రారంభించాలని బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్, మీడియాతో మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభమైందని, పనులు పూర్తయి ఆరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు ప్రారంభించడం లేదన్నారు. దీంతో కోటగుళ్లకు వచ్చే పర్యాటకులు ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, టూరిజం శాఖ స్పందించి వెంటనే మరుగుదొడ్లను ప్రారంభించి వాడుకలోకి తేవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి చెలిమల్ల ప్రవీణ్ కుమార్, బీజేవైఎం నాయకులు కర్మ అన్వేష్ చరణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ విశ్వేశ్వరస్వామి వారి కళ్యాణం...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 8 : -కాకినాడ కొత్త పోర్టు రైల్వే స్టేషన్ ఎదురుగా వెంకటేశ్వర నగర్ లో శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి సుబ్రమణ్య శివాశర్మ,చిట్టిడి మూర్తి,గాడె శివరామకృష్ణ పేర్కొన్నారు. వెంకటేశ్వర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామి వారికి ప్రాతఃకాల అభిషేకాలు,అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన, ముత్తైదువులచే లలితా పారాయణం, చండీహోమం తదితర క్రతువులు నిర్వహించారు.అనంతరం స్వామి వారి దేవాలయంలో వెంకటేశ్వర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కళ్యాణంలో మాజీ కౌన్సిలర్ చిట్టిడి నారాయణ మూర్తి , సత్యవతి, సాయి ఈశ్వర సత్యనారాయణ, సూర్య వెంకటలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆలయాన్ని 1964 మల్లవరపు సత్యనారాయణ శంకుస్థాపన చేయడం జరిగిందని,1976లో విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. శివ పార్వతి కళ్యాణం సందర్భంగా వివిధ రకాల పూలు, వివిధ రకాల ద్రవ్యలతో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు భారీ అన్నదానం చేపట్టడం జరిగిందని తెలిపారు.శ్రీ వేంకటేశ్వర స్వామి, శివ పార్వతులు ఒకే ప్రాంగణంలో కొలువుదీరి ఉండడం ఇక్కడి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారపు రమేష్, సూర్య ప్రదీప్, హేమ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇస్లావత్ తండా సీసీ రోడ్డు నిర్మాణంపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం

### - ఆ రోడ్డుకు ఇస్లావత్ లచ్చిరాంకు ఏ సంబంధం లేదు.

### - మద్ది వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఇస్లావత్ వెంకన్న నాయక్ మాజీ సర్పంచ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8,( నిజం న్యూస్)మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మంజూరు చేసిన రోడ్డుని మహబూబాబాద్ జిల్లా మాధవపురం ఇస్లావత్ తండాలో కార్యకర్తల దగ్గర ఉండి పనిచేయడం జరిగింది. మాజీ సర్పంచ్ అయినటువంటి నరేష్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా రైతులకు గ్రామాలలో అంతర్గత రోడ్లకు ఉపయోగపడే విధంగా రోడ్ల నిర్మాణం చేపట్టవచ్చు. అందులో భాగంగా గ్రామ పంచాయతీకి ఇంటి పన్ను చెల్లిస్తూ, నిర్మించుకున్న ఇండ్లకు రైతులకు ఉపయోగపడే విధంగా రోడ్డుని వేయడం జరిగింది. వ్యక్తిగత కక్షతో అసత్య ఆరోపణలు చేస్తున్న నరేష్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నాము. ఈ రోడ్డు నిర్మాణానికి ఇస్లావత్ లచ్చిరాంకు ఎటువంటి సంబంధం లేదు. కావాలని అనవసరంగా నరేష్ రాద్ధాంతం చేస్తున్నాడు. ఇతను సర్పంచ్ గా ఉన్న కాలంలో తన సొంత ఇంటికి గృహాలు లేని రోడ్డుకు కూడా సిసి రోడ్డు పోసి బిల్లును తీసుకున్న సందర్భం ఉంది. మట్టి పని చేయకుండా లక్షల



రూపాయలను దోచుకున్నాడు. ఉప సర్పంచ్ సంతకమును ఫోర్జరీ చేసి నిధులు డ్రా చేశాడని ప్రభుత్వం ఇతనిని సస్పెండ్ చేసింది. అయినా కూడా నరేష్ వైఖరిలో మార్పు రావడం లేదు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్నాడు. అతనిపై 12 కేసులు ఉన్నాయి. ఇలాగే ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడు. పోలీసు వారు ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడ కృష్ణా నాయక్, మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు భూక్య శ్రీను, భూక్య రమేష్ పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తాం

–డీసీఓ ఎన్ వెంకటేశ్వర్లు

తొర్రూరు ఏప్రిల్ 08(నిజం చెప్పుతాం)
పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తామని జిల్లా సహకార అధికారి (డీసీఓ) ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. తొర్రూరు విజయ పాలశీతలీకరణ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వెలికట్ట శివారు ఆర్ డబ్ల్యూఎస్ భవనంలో అంతర్జాతీయ సహకార సంవత్సర కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా పాడి రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. తొర్రూరు పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో
విజయ డైరీ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కె. శ్రావణ్ కుమార్ తో కలిసి వెంకటేశ్వర్లు మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందన్నారు.
పాడి రైతుల ఆదాయం పెంచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.
పాడి పశువుల కొనుగోలు, బల్క్ మిల్క్ చిల్లింగ్ కేంద్రాలతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలు, డైరీ పార్లర్లు కల్పించేందుకు విజయ డైరీ చేయూత అందిస్తుందన్నారు.
విజయ డైరీ డిడి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.... ఉమ్మడి వరంగల్ జిల్లాలో నూతన పాలశీతలీకరణ కేంద్రాల ఏర్పాటు,



మౌలిక సదుపాయాల కల్పన, పాడి పశువులకు నాణ్యమైన దాణా ఉత్పత్తికి పటిష్టమైన కార్యచరణ చేపడుతున్నామన్నారు.
విజయ డైరీ ఆధ్వర్యంలో మరిన్ని పార్లర్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. విజయ డైరీ పై ప్రజలకు నమ్మకం ఉందని, దాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామని తెలిపారు.
పాల ఉత్పత్తి పెంచేందుకు సంఘాలు కృషి చేయాలని కోరారు.
గేదె పాల సేకరణ ధరను రూ.3 పెంచుతున్నామని, ప్రతినెల మొదటి వారంలో బిల్లులు చెల్లించేలా కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాలకేంద్రం మేనేజర్ బారి వెంకటనారాయణ, ఆయా గ్రామాల సొసైటీల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, మధు, సుధాకర్ రెడ్డి, సుజాత, పాడి రైతులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో మాజీ సర్పంచ్ ఆత్మహత్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 8, (నిజం న్యూస్)డోర్నకల్ నియోజకవర్గంలోనికురవి మండలంలో కాకుల బొడు తండా మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ మంగళవారం ఉదయం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.కిషన్ నాయక్ మరణ వార్త తెలియగానే దిగ్భ్రాంతికి గురైన మాజీ మినిస్టర్ సత్యవతి రాథోడ్,కాకుల బొడు తండా గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత గ్రామ అభివృద్ధి కి అహర్నిశలు కృషిచేసిన కిషన్ నాయక్. గ్రామ అభివృద్ధి పనులకు సకాలంలో బిల్లులు రాక అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో నేడు ఆత్మహత్య చేసుకున్న కిషన్ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ, వారి కుటుంబానికి నా



యొక్క ప్రగాఢసానుభూతిని తెలియజేస్తున్న అన్నారు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.

# మిర్చి కొనుగోలు ఆలస్యం...

**- వేలకు మార్కెట్కు రాని వ్యాపారులు**
**- రైతు సంఘం ఆందోళన**
**- స్పందించిన చైర్మన్ కార్యదర్శి.**
**మానుకోట రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8,( నిజం న్యూస్)మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో వ్యాపారులు, సకాలంలో వచ్చి మిర్చితో పాటు ఇతర పంటల ఉత్పత్తులు కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. మంగళవారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుణిగంటి రాజన్న జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సుధాకర్ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేశారు. తక్షణం వ్యాపారలందరూ రావాలని తడిసిన మిర్చి తో పాటు అన్ని మిర్చి బస్తాలు కొనుగోలు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం వచ్చిన మిర్చి కొనుగోలు చేయడంలో ఆలస్యం కావడం వలన అకాల వర్షానికి తడిసిందని ఆవేదన వ్యక్తం చేశారు మార్కెట్లో పదిమంది మిర్చి వ్యాపారం ఉండగా ఒకరి ఇద్దరు మాత్రమే వచ్చి కొనుగోలు చేస్తున్నారని మిగతా వ్యాపారాలు రావడం లేదని అన్నారు. తక్షణం మిర్చి వ్యాపారం పిలిపించి కొనుగోలు చేపట్టి కాంటలు



వేసి మిర్చి తరలించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. మాటల్లో సుమారు 4000 మిర్చి బస్తాలు 4000 మొక్కజొన్న బస్తాలు 450 పత్తి బస్తాలు ఉన్నాయని తెలిపారు. దీంతో స్పందించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ కార్యదర్శి షంషేర్ రైతుల వద్దకు వచ్చి చర్చలు నిర్వహించారు. వ్యాపారులకు ఫోన్ చేసి పిలిపించి వేలం పాటలు ప్రారంభించారు త్వరగా మిర్చి బస్తాలు గోదాంకు తరలిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు రైతు సంఘం నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు రమేష్,ఎల్ బాలు నాయక్, శ్రీను, సర్వన్, వెంకన్న, మం గీ లాల్ పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలను గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు ఏప్రిల్ 08(నిజం చెప్పుతాం) పోషణలోపం ఏ ఊర్లో కనిపించకూడదు అనే లక్ష్యంతో పోషణ పక్వాడ అనే కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని మడిపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీడీపీఓలు ఇందిరమ్మ,విజయలక్ష్మి లు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు సంయుక్తంగా మాట్లాడుతూ.. బాల, బాలికలకు, గర్భవతులకు ముఖ్యంగా పేదవారి పిల్లలకు,పేద మహిళలకు పౌష్టికరమైన ఆహారం అంగన్వాడీల ద్వారా అందించడం జరుగుతుందని తెలుపుతూ, గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తూ ఒక సాధారణ అంగన్వాడీ కేంద్రం ఒక గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు.మడిపల్లి గ్రామంలో పోషకాహార లోపంతో ఏ పిల్లవాళ్ళు కనిపించకూడదని ఉద్దేశంతోనే పోషణ పక్షం అనే



కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గౌసియా,గ్రామ సెక్రెటరీ శోభారాణి,అంగన్వాడీ టీచర్లు అరుణ,ఉదయశ్రీ,సుజాత అంగన్వాడి ఆయాలు సమ్మక్క,సరిత, గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను దోచి ధనికులకు లబ్ధి చేస్తున్న మోడీ






**- మా స్ లైన్ జిల్లా కార్యదర్శి పా యం చిన్న చంద్రన్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి. ఏప్రిల్ 8,( నిజం న్యూస్). ధరల పెరుగుదలతో సామాన్య, పేద,మధ్యతరగతి ప్రజానీక%శీ% జీవితాలు అస్తవ్యస్తమవుతుంటే మోడీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వ పెంచిన వంట గ్యాస్, పిట్రోల్ ధర లును నిరసిస్తూ నేడు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ అఖిలభారత నిరసన దినం జరపాలని పిలుపులో భాగంగా నేడు మహబూబాబాద్ లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ విధానాలు పేదలను దోచి పెద్దలకు లబ్ధి చేకూరే విధంగా ఉన్నాయని అన్నారు. ఆయిల్ కంపెనీల లాభాల కోసం వంట గ్యాస్, పెట్రోల్ ధరలను పెంచి సామాన్యుడిపై 32 వేల కోట్ల భారాన్ని మోపారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని చెప్పిన మోడీ తమ 11 ఏళ్ల పాలనలో ధరలు ఆకాశాన్ని అంటాయని అని విమర్శించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని కేంద్ర ప్రభుత్వం ప్రజలను దృష్టి మళ్లించడానికి మత విద్వేష రాజకీయాలనుప్రోత్సహిస్తుందని ఆరోపించారు.తరతరాలుగా కలిసి ఉన్న భారతీయ ప్రజలను మతచిచ్చు పెట్టి పరస్పరం దాడులు చేసుకొని హత్యలు చేసుకునే ఉన్మాదులుగా తయారు చేయటం మోడీ సర్కార్ కే చెల్లిందని అన్నారు. మత విద్వేష రాజకీయాలను ఇప్పటికైనా మానుకొని లౌకిక, ప్రజాస్వామిక, సమైక్య స్ఫూర్తిలను పెంపొందించే విధానాలను చేపట్టాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల అప్పచెప్పే విధానాలను చాప కింద నీరులా విత్తన మార్కెట్ చట్టాల సవరణ ద్వార జరుగుతుందని ఇది దేశ ఆహార భద్రతకు అత్యంత ప్రమాదం అన్నారు. కోట్లాది మందిసంఘటిత,అసంఘటిత కార్మిక వర్గం తమ రక్తాన్ని చిందించి ప్రాణాలర్పించి సాధించుకున్న కార్మిక రక్షణ చట్టాలను రద్దుకు పునుకోవడమే 4లేబర్ కోడ్ల అసలు రహస్యం అని అన్నారు. బావి భారత విద్యార్థి లోకాన్ని మతోన్మాదుల తయారు చేసే కుట్రలను 2020 నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అమలులోకి తెచ్చారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చి కాలం చెల్లిన మన ధర్మాన్ని తీసుకురావడానికి రకరకాల రూపాలలో ముమ్మర ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. పెద్ద ఎత్తున మత ఘర్షణలు జరుగుతున్న దేశాలలో భారత దేశం మొదటి స్థానంలో ఉందని ప్రపంచ నివేదికలు చెప్పిన పాలకులకు దొంగ నిద్ర నటిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన ప్రకారం తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. దక్షిణాది నుంచి పన్నులు అధిక మొత్తంలో వెళుతూ కేంద్రం నుంచి వచ్చే నిధులు మాత్రం తక్కువ సంఖ్యలో ఇవ్వటం సరికాదని అన్నారు. మదర్ తెరిసా విగ్రహం నుండి అండర్ బ్రిడ్జి ద్వారా గవర్నమెంట్ హాస్పిటల్, నెహ్రూ సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు వారిర్యాలీనిర్వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ, హిందూ ధర్మం పేరుతో హిందూ ప్రజలనే దోచుకుంటుంటే కార్పొరేట్ల పక్షం వహిస్తుందని అన్నారు. పురాతనమైన ముస్లిం సమాధులను తవ్వుతూ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య లౌకిక విలువలను కాపాడాలని అందుకు ఐక్య ఉద్యమాలను తీవ్రతను చేయాలని అన్నారు. జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్, బిల్లా కంటి సూర్యం, డివిజన్ నాయకులు ఉమ్మ సత్యం, పైన యాకయ్య, కందాల రంగయ్య తదితరులుప్రసంగించారు.డివిజన్ నాయకులు ఈక బిక్షం, జక్కుల యాకయ్య, ఊడుగుల రాములు, సెగ్గం యాకయ్య,చింత నవీన్ మండల నాయకులు కురుసము రంగయ్య, జోగా రాములు,బొమ్మగాని ఎల్లయ్య పెరుమల్ల జానకి రాముడు, కొమ్మనబోయిన వెంకన్న తో పాటుగా వివిధ మండలాల నుండి ప్రజలు హాజరయ్యారు.

# అభయ హస్తం కాదు ప్రజల పాలిట భస్మాసుర హస్తం





**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.**

బయ్యారం:ఏప్రిల్. 08.(నిజం చెపుతాంబయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీకి చెందిన ఆదివాసి గూడెంలోని ప్రజలను ఇందిరమ్మ మంజూరు పత్రాల పేరుతో బురిడీ కొట్టించి దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ధ్వజమెత్తారు.మంగళవారం నామాలపాడు గ్రామపంచాయతీ నందు ఆదివాసి గూడెంలోని ప్రజలను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ కలిసి వారి సాధక బాధలను తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్టు పేరిట ఇందిరమ్మ ఇళ్ల పేరుతో 2025,జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున నామాలపాడు లోని 115 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందించి, మూడు రోజుల తర్వాత సర్వే జరిపించి మరల ఇస్తామని మాయ మాటలు చెప్పి మంజూరు పత్రాలను వెనక్కి తీసుకొని కేవలం 15 మందికి మాత్రమే మంజూరు అయ్యాయని చెప్పి ఈనెల 10వ తారీఖున కేవలం ఇద్దరికీ మాత్రమే మంజూరయ్యాయి అంటూ త్వరలో శంకుస్థాపన చేస్తామంటూ హంగు ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను మొత్తం గ్రామస్తులను మోసగించారని ఇదెక్కడి వింత సంస్కృతి అని ప్రభుత్వాన్ని నిలదీశారు.పైలెట్ ప్రాజెక్టు అంటే ఏదైనా కొత్త పథకాన్ని ప్రారంభించినప్పుడు మొదట అక్కడ మంజూరైన వాటిని అన్నిటిని అందరికీ అందేలా చేసి ఇవ్వాలి కానీ పైలెట్ ప్రాజెక్టు పేరుతో 115 మంది లబ్ధిదారులకు అసలు నివసించడానికి ఇల్లు లేకపోయినప్పటికీ మీకు ఇల్లు మంజూరయ్యాయి అని చెప్పి నమ్మబలికి వారికి మంజూరు పత్రాలు ఇచ్చిన తర్వాత ఇల్లు మంజూరయ్యాయి అన్న సంతోషంలో చాలామంది లబ్ధిదారులు కొత్త ఇల్లు వస్తుందని ఆనందంలో ఉన్న ఇంటిని కూడా కూల్చి వేసుకొని బాత్రూంలలో పడుకోవడం అనేది దయనీయమైన పరిస్థితి అని ఇటువంటి కల్లబొల్లి మాటలు,గారడి మాటలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లితాయని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండిపడ్డారు..అంతేకాకుండా అన్ని అర్హతలు ఉండి అసలు నివసించడానికి పక్కా గృహం కూడా లేకుండా పూరి గుడిసెలలో పెంకుటింట్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ రాజ్యంలో ఖచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రజాపాలన ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడ అని ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు.అంతేకాకుండా ఈ గ్రామపంచాయతీలో 86 మంది లబ్ధిదారుల రేషన్ కార్డు మంజూరుకు అర్హత ఉన్న కేవలం ఆరుగురికి మాత్రమే మంజూరు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందనీ ఇదేనా మీ ప్రభుత్వ పనితీరు అని ప్రశ్నించారు. కేవలం మాటలకే పరిమితమై ప్రజల పాలిట ఆపన్న హస్తమని చెప్పుకొని నేడు బస్మాసుర హస్తం లాగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు తాత గణేష్,గంగుల సత్యనారాయణ,బానోత్ మురళీకృష్ణ,శరత్ బాబు,ఏనుగుల ఐలయ్య,వజ్జ భద్రయ్య,పొడుగు సుగుణ,బాణోత్ లక్ష్మణ్ నాయక్,రేపాకుల వెంకన్న,జర్పుల శ్రీను,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్, గణేష్, రాజేష్,వీరన్న,ఇర్ప మమత, జగన్,తెల్లం వెంకన్న,బండమీది సంపత్,తొట్టి అనిల్,రాజేష్,రామన్న,,దేవోకి,నవీన్,మహేష్,వికాస్ రేఖన్న, వెంకట్రాంపురం సోషల్ మీడియా భూక్య రేవంత్ నాయక్, పందుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రక్షణ పేరుతో కర్రెగుట్టపై ప్రెషర్ మైన్స్ ఆమర్చి అమాయక ప్రజల ప్రాణాలు బలికొంటున్న సిపిఐ మావోయిస్టులు

### - కర్రెగుట్ట భద్రత పై పటిష్టమైన చర్యలు చేపడుతున్న ములుగు పోలీస్



ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 8: ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణలోని దాని ప్రాబల్యం పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయింది , మావోయిస్టు పార్టీకి ప్రజలలో ఎటువంటి ఆదరణ లేదు, ఆ పార్టీ సిద్ధాంతాలను ప్రజలు ఎవరు నమ్మడం లేదు, మావోయిస్టు పార్టీ కేవలం తన ఉనికిని చాటుకోవడానికి, ఆ పార్టీ నాయకుల స్వప్రయోజనాల కోసం ములుగు జిల్లాలోని వెంకటాపురం మరియు వాజేడు మండలాల్లోని సరిహద్దు కర్రేగుట్ట ఆటవి ప్రాంతంలో మావోయిస్టుల మతిభ్రమించి రక్షణ పేరుతో ప్రజలు నిత్యం తిరిగే ప్రదేశాలలో ప్రెషర్ మైన్స్ పెట్టి వారి ప్రాణాలు బలిగొంటున్నారు. ఈ విధంగా సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వారు పెట్టిన ప్రేషర్ మైన్స్ వల్ల బలి అవుతున్న అమాయక గిరిజన, గిరిజనేతర ప్రజలపై పోలీస్ ఇన్ఫార్మర్ అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సిపిఐ మావోయిస్టు పార్టీ అమర్చిన ప్రేషర్ మైన్స్ వలన కర్రేగుట్ట పైకి పశువులను మెపటం కోసం వెళ్లిన ముకునూర్ పాలెం గ్రామానికి చెందిన మూగ, చెవిటి వ్యక్తి అయినా సోయం పెంటయ్య మరియు వేదురు బొంగుల కోసం వెళ్లిన కొంగల గ్రామానికి ఇల్లందుల ఏసు ఈ ఇద్దరు చనిపోగా, దైవ దర్శనం కోసం వెళ్లిన చొక్కాల గ్రామానికి చెందిన డ్రా సునీత మరియు చేపల వేటకు వెళ్లిన అంకన్న గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్ మరియు వంట చెరుకు కోసం వెళ్లిన ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి తీవ్రగాయాలపాలైనారు. పౌర హక్కుల సంఘాలు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మావోయిస్టుల చర్యలను ఖండించాలని వారిని కోరడం జరుగుతుంది. ములుగు జిల్లా మరియు బీజాపూర్ జిల్లా సరిహద్దులలోని వివిధ గ్రామాల గిరిజన మరియు గిరిజనేతర ప్రజలు పూర్తిగా అటవీ ఉత్పత్తులపై మరియు పశువుల పెంపకం పై ఆధారపడి వారి జీవనం కొనసాగిస్తూ ఉంటారు, వారు నిత్యం తిరిగే ప్రదేశాలలో మావోయిస్టులు ప్రెషర్ మైన్స్ ఆమర్చి వారి జీవించేహక్కు ను కాలరాస్తున్నారు,సిపిఐ మావోయిస్టులు అమర్చినటువంటి ప్రెషర్ మైన్స్ ను వెంటనే వారు వాటిని తొలగించాలి, సరిహద్దు గ్రామాలలోని ప్రజలు ఎవరు భయపడకూడదు అని ప్రజల భద్రతపై ములుగు పోలీస్ పటిష్టమైన భద్రతపరమైన చర్యలు తీసుకుంటుందని, నిత్యం బాంబు నిర్వీర్యం చేసే బృందాలతో కర్రేగుట్ట పై తనిఖీలు చేస్తూ మావోయిస్టులు అమర్చినట్టువంటి ప్రేషర్ మైన్స్ ఎప్పటికప్పుడు తొలగిస్తుందని, ఎవరికైనా అనుమానాస్పదంగా ఆటవి ప్రాంతంలో మైన్స్ కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ములుగు ఎస్పీ తెలియజేసినారు

# బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా సంగెం రమేష్

### - నియామక పత్రాన్ని అందజేస్తున్న అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 8(నిజం న్యూస్)బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ వరంగల్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు ప్రకటించిన జిల్లా అధ్యక్షులు, నర్సంపేట ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ గౌడ్, కందికొండ సదయ్య లు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు


### భూపాల్ నాయక్ టీం అడ్వైజర్, డి వైగిరి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8,( నిజం న్యూస్)కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు మహబూబాబాద్ జిల్లా వ్యాపితంగా ఆయన అభిమానులు ఘనంగా జరిపారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గంలోని రాజకీయాలకు అతీతంగా పలువురు నేతలు, యువకులు, మహిళలు మంగళవారం రోజు ఉదయం నుండి పలు కార్యక్రమాలు చేశారు. ఆయన జన్మదిన వేడుకల ఫ్లెక్సీ ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి డోర్నకల్, మహబూబాబాద్ ప్రాంతంలో ఆయన చేస్తున్న పలు ప్రజా సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, బోగా, భాగ్యాలతో ఉండాలని కోరుకుంటు ఆయా మండలాల్లోని గ్రామాల్లో, మండల కేంద్రాల్లో కేక్ లు కట్ చేసి స్విట్స్ పంచారు. కొన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. తట్టుపల్లి గ్రామంలోని రామాలయంలో పలువురు మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన గ్రామానికి చేసిన సేవలు కొనియాడారు. త్వరలో తట్టుపల్లి, సుదనపల్లి, కందికొండ గ్రామాల్లో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ టీమ్ అడ్వజర్, తెలంగాణా పీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డి. వై. గిరి అన్నారు. ఎల్లవేళలా ఆయన సేవలు ఈ ప్రాంతానికి ఉండాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో సైదులు, నరేష్ రెడ్డి, సురేష్, మాల్సూర్, బాబు రావు, రమణ, నరేష్, రవీందర్,వీరన్న మహిళలు, యువకులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ర్యాలీ

### - హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు:




తంగళ్లపల్లి, ఏప్రిల్8, (నిజం చెపుతాం)ఏఐసీసీ, పిసిసి పిలుపు మేరకు తంగళ్ళపల్లి మండలం జిలెల్ల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ విలువలను కాపాడాలని ప్రజాస్వామ్యం విలువలతో లౌకికవాదం వర్ధిల్లాలంటూ వాడవాడల నినాదాలతో పాదయాత్ర కొనసాగింది. బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీ రాజ్యాంగాన్ని మార్చాలంటూ చీకటి ఒప్పందంతో చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిస్తూ, గత పది సంవత్సరాలలో చేసిన దోపిడీని, అహంకారంతో కొనసాగించిన పాలనను ఎండగడుతూ, శాంతి అహింసలను మూల సూత్రాలుగా మనకు బోధించిన మహాత్ముడు స్ఫూర్తిగా మనుషులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికి సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశలను అమలు చేయాలంటూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని అందరూ చిత్తశుద్ధితో అంకిత భావంతో కృషి చేయాలని చెప్పి గ్రామ చౌరస్తాలో గ్రామస్తులందరితో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్,జిల్లా కోఆర్డినేటర్ చిలుక రమేష్, కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రహదారికి అడ్డంగా విరిగిపడ్డ భారీ వృక్షం



బయ్యారం:ఏప్రిల్. 08.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో రాత్రి సమయంలో పాఖల బ్రిడ్జి సమీపంలో ఇల్లందు–మహబూబాబాద్ ప్రధాన రహదారి పై భారీ వృక్షం రహదారికి అడ్డంగా విరిగిపడింది. ఈదురు గాలులతో సోమవారం రాత్రి సమయంలో వీచిన వర్షానికి పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. వెంటనే స్పందించిన బయ్యారం ఎస్ఐ తిరుపతి తన సిబ్బంది విజయ్,మోహన్,కిరణ్ తో కలిసి రోడ్డు అడ్డంగా పడిన వృక్షాన్ని రోడ్డుపై నుంచి తొలగించి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చేశారు. రాత్రి సమయంలో పోలీసులు చేసిన మంచిపనికి పోలీసులను పలువురు అభినందించారు.

# జీబీ తండా పాఠశాలకు గేటు బహుకరణ



తొర్రూరు ఏప్రిల్ 08 (నిజం చెప్పుతాం)మండలంలోని గుడిబండ తండా ప్రాథమిక పాఠశాలకు దాత చేయూత అందించాడు. మండలంలోని గుడిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పటేల్ గూడెంకు చెందిన నల్ల ఎల్లారెడ్డి పాఠశాలకు రూ. 25 వేల విలువచేసే ప్రధాన ద్వారం ఇనుప గేటును అందించారు. మంగళవారం పాఠశాల ప్రధాన ద్వారం ఎదుట గేటును బిగించారు. గేటు లేకపోవడంతో ఆకతాయిలు పాఠశాల లోపలికి వచ్చేవారని, మంచి మనసుతో ఎల్లారెడ్డి గేటు అందించడంతో పాఠశాల కు రక్షణ ఏర్పడిందని హెచ్ఎం రావుల బుచ్చయ్య తెలిపారు. ఎల్లారెడ్డిని పాఠశాల సిబ్బంది, స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజమణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, వీ ఓ అహల్య, ఉపాధ్యాయుడు వినీల్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ధృవపత్రాలతో గిరిజనుల భూమిని ఆక్రమించిన డాక్టర్ ప్రమోద్ రెడ్డి పై విచారణ జరిపించాలి

### ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసిన బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్ భూక్య శ్రీను నాయక్ మాజీ పదవ వార్డ్ కౌన్సిలర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8,( నిజం న్యూస్). న్యూఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఎస్టి కమిషన్లు ఉన్న కేసులకు హియరింగ్ సందర్భంగా ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, మాజీ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్, భూక్య శోభన్ బాబు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కేసు హియరింగ్ సందర్భంగా శనిగపురం శివారు సర్వేనెంబర్ 275 278 279 లలో డాక్టర్ ప్రమోద్ రెడ్డి తోపాటు మరి కొంతమంది అక్రమంగా తప్పుడు ధ్రువపత్రాలతో దాదాపుగా 25 ఎకరాల భూమిని కబ్జా చేసుకొని రెవెన్యూ డిపార్ట్మెంట్ మున్సిపాలిటీ డిపార్ట్మెంట్లలో డబ్బులతో కొనుగోలు చేసుకుని అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి నిర్మాణాలు నిర్మిస్తున్నారు. వారికి ఉండబడిన డాక్యుమెంట్లను పరిశీలించి భూక్య శ్రీను వారి కుటుంబ సభ్యులకు వారసత్వంగా వస్తున్న భూములను పట్టదారూపాసు బుక్కులు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి 15 రోజులలోగా పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మహబూబాబాద్ లోని మెడికల్ కాలేజ్ భూ నిరాశ్రయులైన బాబు నాయక్ తండ పాంక్రియా తండా పేద రైతు కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రావలసిన నష్టపరిహారం ఇప్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా వి ఎస్ లక్ష్మీపురం గ్రామ హజారియా తండా కు చెందిన 10 లంబాడి కుటుంబాలకు ఐటిడిఏ ఏటూరునాగారం ద్వారా వచ్చిన భూములపై సమగ్ర విచారణ జరిపించి ఐటీడీఏ డిపార్ట్మెంట్ వారు కొనుగోలు చేసిన భూములను వెంటనే పేద గిరిజన లంబాడి కుటుంబాలకు కేటాయించి వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సానుకూలంగా స్పందించి అతి త్వరలో మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి జాతీయ ఎస్టీ కమీషన్ లో ఉండబడిన కేసులను త్వరగా విచారణ చేసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలియజేశారు.

# ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులు పంపిని




ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్8, (నిజం చెపుతాం)ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల ను గ్రామ శాఖ అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులు:పల్లకొండ. స్వప్న, అంజయ్య 21,000 రూ"లు

వి. మల్లేశం సఎన్/ఆఫ్ బాలరాజు 36,000 రూ"లు

కొండ. దేవయ్య సఎన్/ఆఫ్ రాములు 17,500 రూ"లు

ఎండి. జిలాని సన్/ఆఫ్ బురాన్ 10,500 రూ"లులి

దాసారపు. శశి కుమార్ సన్/ఆఫ్ రాజయ్య 13,500 రూ"లు

టి. సంధ్యారాణి డా/ఆఫ్ సాయిరాం 11,500 రూ"లు, మొత్తం 1,10,000 రూ 'ల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్యాక్స్ డైరెక్టర్ పెంజర్ల నారాయణ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు కొండ రమేష్ గౌడ్, పాశం దేవారెడ్డి, ఎండి. జబ్బర్, గుర్రాల సత్తిరెడ్డి, నాయకులు అందే బాలయ్య, దొంత మనోహర్, కొండ సాయి, వరదవెల్లి సాయికుమార్, దాసరపు కిషన్, ఆకుల సాయి లబ్ధిదారులు తదితరులు పాల్గొని, శాసనసభ్యుడు కేటీ రామారావు కి, గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# చంద్రంపేట్ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్





రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 8, (నిజం చెపుతాం)సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట పాఠశాలలో మంగళ వారం రోజున ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రకరకాల వంటకాలను చేసుకొని వచ్చారు. విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన వస్త్ర ధారణ వేషధారణలో పాల్గొన్నారు. ఈ వస్త్ర ధారణ చూపరులను అలరించింది. పదోన్నతిపై వెళ్ళిన ఉపాధ్యాయురాలికి సన్మానంచంద్రంపేట్ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘంగా పనిచేసిన సావుల దేవేంద్ర గారు ఉపాధ్యాయ పదోన్నతుల్లో బాగంగా రాచర్ల గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పదోన్నతిపై వెళ్లగా మంగళవారము పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యురాలు పద్మజ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం శ్రీమతి, పల్లవి, లావణ్య, మహేందర్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ జెడ్పీటీసి



తంగళ్లపల్లి, ఏప్రిల్8,(నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ హనుమాన్ భక్త మండలి స్వాములకు నాగుల ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ జెడ్పీటిసి మంజుల రామ్ లింగారెడ్డి. సుమారు 60 మంది హనుమాన్ స్వాములు భిక్ష కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సంధర్భంగా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ జెడ్పీటిసి పూర్మాని మంజుల రామ్ లింగారెడ్డి కుటుంబ సభ్యులకు హనుమంతుని ఆశీస్సులు ఉండాలని ఆశీర్వచనం అందించిన హనుమాన్ స్వాములు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులందరికీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి..

**- ఎలాంటి ఆంక్షలు లేకుండా 4000/- జీవనభృతి ఇవ్వాలి:**

**- కాంగ్రెస్ ప్రభుత్వం పై బీడీ కార్మికుల నిరసన:**

**- బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్ డిమాండ్:**



తంగళ్లపల్లి, ఏప్రిల్ 8, (నిజం చెపుతాం)బీడీ కార్మికులందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా నాలుగువేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై బీడీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికుల అందరికీ అండగా ఉంటామని 4000 రూపాయల జీవన భృతి ఇచ్చి ఆదుకుంటామని మేనిఫెస్టోలో చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత 16 నెలలు గడుస్తున్న ఇంతవరకు బీడీ కార్మికులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పెద్ద ఎత్తున మహిళ బీడీ కార్మికులు ఆధారపడి జీవిస్తున్న పరిశ్రమ బీడీ పరిశ్రమనేని అన్నారు. దాదాపు తెలంగాణ ప్రాంతంలో ఎనిమిది లక్షల మంది బీడీ కార్మికులు ఈ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. నెలలో 26 రోజులు నడువల్సిన ఈ పరిశ్రమ కేవలం10 రోజులే మాత్రమే నడుస్తుండటంతో కార్మికులు రోడ్డున పడే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఈ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న బీడీ కార్మికులందరికీ గత ప్రభుత్వం కెసిఆర్ గారు 2016 జీవన భృతి ఇచ్చి ఆదుకున్నారని అన్నారు. గత ప్రభుత్వం 2016 ఇస్తే మేము నాలుగు వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు.బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించి 2014 ఫిబ్రవరి 28 లోపు ఉన్న కటప్ తేదిని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేవలం ప్రహరీ గోడకే పరితమైన ఇఎస్ఐ హాస్పిటల్ ను ఈ ప్రాంత ఎంపీ. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కుమార్ గారు బద్దెనపల్లిలోని 100 పడకల %వంఱ% హాస్పిటల్ నిర్మించి బీడీ కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై విధించిన నిబంధనలను ఎత్తివేసి కార్మికుల ఉపాధిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, బిఆర్టియు నాయకులు కొక్కుల ప్రసాద్, నాంపల్లి రామస్వామి, కొమురయ్య, జిందం రమేష్, మల్లేశం, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి:**



తంగళ్లపల్లి, ఏప్రిల్ 8, (నిజం చెపుతాం)దళారులను నమ్మి మోసపోవద్దని సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి అన్నారు.మంగళవారం తంగళ్లపల్లి మండలంలోని తాడూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర 2320 తో పాటు సన్న వడ్లకు 500/- బోనస్ ప్రకటించిదన్నారు. పరిసర ప్రాంతాల రైతులు ఈ కేంద్రంలో ధాన్యం విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ళ నర్సింగం గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సధాకర్, మాజీ సర్పంచులు నవీన్ రావు, రాజలింగం గౌడ్, నాయకులు వెలువుల భాస్కర్ రెడ్డి, రంగు శ్రీనివాస్, శ్రీరామ్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రైతులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

**- సిరిసిల్ల రెండవ బైపాస్ చంద్రంపేట ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదం:**

**- కారు, బైక్ డీకొని ఇద్దరు యువకులకు గాయాలు:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 8, (నిజం చెపుతాం)అధికారిక పర్యటన నిమిత్తం వెళ్తున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చూసి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన యువకులను అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటన స్థలంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయని, అవి నిరంతరం పని చేసేలా చూడాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# సైబర్ ఆర్థిక నేరగాల మోసాల తీరుపై జాగ్రత్త అనే పుస్తకం ఆవిష్కరణ

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ..**

**- డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ క్యాట్ కో వైస్ చైర్మన్ డి.గోపాల్ నారాయణ**



రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 08 (నిజం చెపుతాం)రంగారెడ్డి కలెక్టరేట్ లో సైబర్ ఆర్థిక నేరగాళ్ల మోసాల తీరు పై జాగ్రత్త అనే పుస్తకన్నీ జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ సి.నారాయణరెడ్డి చేతుల మీదుగా బుక్ ను రిలీజ్ చేయిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషన్ మీడియోటర్ క్యాట్కో వైస్ చైర్మెన్ డి గోపాల్ నారాయణ.రిటైర్డ్ ఆర్మీ కమాండర్ ఏల్ కె రెడ్డి,కందివనం.జి.అర్ రెడ్డి సెక్రటేరియట్ పాల్గొనారు.ఈ బుక్ ను స్పాన్సర్డ్ బై ద ఆదర్శ కో అప్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ హైదరాబాద్.

# పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 08 (నిజం చెపుతాం)మంగళవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మండల కేంద్రంలోని దండుగడ్డ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్ళు కీలకమని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తూ తల్లీబిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పిల్లల బరువు,ఎత్తు చూసి తల్లిదండ్రులకు తెలియజేయాలని అంగన్వాడీ సిబ్బందికి ఆదేశించారు.గర్భిణీ లు తమ ఆరోగ్యం పై దృష్టి సారించి హిమోగ్లోబిన్ శాతం మెరుగు పరచుకోవాలన్నారు. కుటుంబ సభ్యులు సైతం తమ ఇంట్లో గర్భిణులకు పోషకాహారాన్ని అందించి, ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే పట్టాలని, అలా ఇవ్వాలంటే తల్లి కూడా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పిల్లలు రోగాల బారిన పడకుండా పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.

# ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో ఓ నిరుపేద కుటుంబంలో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 08 (నిజం చెపుతాం)గ్రామాల్లో ప్రజలందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం కొత్తకోట మండల పరిధిలోని ముమ్మాల్లపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముమ్మాల్లపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను గురించి తెలుసుకున్నారు. గ్రామంలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అదే గ్రామానికి చెందిన అడ్డాకుల చరమందా, లక్ష్మి గృహాన్ని సందర్శించి, వారికి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తున్న సన్నబియ్యం అందిందా లేదా అని ఆరా తీశారు. అప్పటికే సన్న బియ్యం తీసుకున్నామని సదరు కుటుంబ సభ్యులు బదులిచ్చారు. ఈ క్రమంలో కలెక్టర్ వారి ఇంట్లోనే ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయాన్ని స్థానికులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. గ్రామాల్లో ప్రజలు అందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా సోదర భావంతో, కలిసికట్టుగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎవరైనా కుల వివక్ష చూపించడం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు కూడా నాణ్యమైన ఆహారం తినాలనే ఆలోచనతోనే ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలో ఉన్న 19వ నెంబర్ రేషన్ షాపును కలెక్టర్ సందర్శించి రేషన్ కార్డుదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. కొత్తకోట తహసిల్దార్ శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగరాజు గంధం, ముమ్మాళ్ళపల్లి గ్రామస్తులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ..

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 08 (నిజం చెపుతాం)పాఠశాలలో తరగతి గదులు, ఇతర సదుపాయాల గురించి ప్రధానోపాధ్యాయులతో ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న నూతన తరగతి గదుల నిర్మాణంకు సంబంధించి వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థులకి టాయిలెట్స్ నిర్మాణం చేయాలని సూచించారు.తహసిల్దార్ అబ్రహం, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నాణ్యమైన సన్న బియ్యం పేదలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 08 (నిజం చెపుతాం)పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని రెండవ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.అనంతరం రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని సూచించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 08 (నిజం చెపుతాం)కొత్తకోట మండల కేంద్రంలోని భగీరథ చౌరస్తాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.వరి కొనుగోలు కేంద్రంలో వచ్చే రైతులకి అన్ని రకాల ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధాన్యం తెచ్చినప్పటి నుంచి ఎప్పటికప్పుడు తేమ శాతం రిజిస్టర్లలో రాయాలన్నారు. ధాన్యంలో తాలు తొలగించేందుకు ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ శ్రీనివాసులు,సహకార శాఖ సిబ్బంది నరేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు.**

నేరేడుచర్లఏప్రిల్ 8,నిజం చెపుతాం న్యూస్: మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ దిర్శించర్ల గ్రామానికి చెందిన 3,08,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు రిలీజ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి బెల్లంకొండ విజయలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దిర్శించర్ల గ్రామానికి చెందిన బాధితులు నన్నే పంగ సైదులుకి 58 వేల రూపాయల చెక్కు పడిగెపాటి సరోజినమ్మ, సారెడ్డి క్రాంతి రెడ్డి, తక్కల రాకేష్, కందుకూరి సరోజన, కళ్యాణి,కుర్రి వనజాత, పెద్దపంగా సైదమ్మ,బాధితులకి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మార్కెట్ డైరెక్టర్ పగిడిపాటి సైదిరెడ్డి



మచ్చ శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మోదాల వెంకట సైదులు,కుర్రి శీను, నన్నపంగా శీను, మొదల శ్రీనివాస్, జొన్నలగడ్డ గాంధీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్ మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జై బాపూ, జై భీం, జై సంవిధాన్ ప్రోగ్రాం సన్నాహక సమావేశం

**- ప్రత్యేకంగా పాలొన్న రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**

నేరేడుచర్ల ఏప్రిల్ 8( నిజం చెపుతాం న్యూస్ ):భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని రక్షించాలని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జై బాపూ జై భీం జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం ను నేరేడుచర్ల మండల కేంద్రం లో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు కొణతం చిన్న వెంకట్ రెడ్డి నూకల సందీప్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశానుసారం రెండు నియోజక వర్గాల సమన్వయ కర్త తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కానీ వాటిని ఎదుర్కొంటూ ఎన్నికైన కొద్ది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి వేయాలని దళిత గిరిజన బహుజన అల్పసంఖ్యాక వర్గాల హక్కులను హరించేనెపంతో పని చేస్తున్నదని అన్నారు. భారత దేశంలో మొట్టమొదటిసారిగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ను చట్టబద్ధంగా అమలు చేయాలని బిల్ పాస్ చేసి కేంద్రానికి పంపారని, ఎస్సి వర్గీకరణ బిల్ ను కూడా పాస్ చేసి రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తున్నారని తెలిపారు. ఇవే కాకుండా ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, పొదుపు రుణాల పై వడ్డీ మాఫీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, వడ్లకు మద్దతు ధర, 500 బోనస్,



ఇంటిగ్రేటెడ్ స్కూల్, సన్నబియ్యం పంపిణీ లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.రాజ్యాంగా పరిరక్షణ పాదయాత్ర ను గ్రామ గ్రామాన నిర్వహించి ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహరావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అభ్యర్థి ప్రెసిడెంట్ కట్టా రామారావు, మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ డైరెక్టర్లు పగిడి సైదిరెడ్డి,మచ్చ శీను, పిఎసిఎస్ డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి,మాజీ కౌన్సిలర్ రుణపంగా నాగయ్య మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు, జంగిలి వెంకటేశ్వర్లు,చింతమల్ల సైదులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్ జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు నక్కా రమాదేవి మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడలో భాగంగా అవగాహన కల్పిస్తున్న దృశ్యం...

**- గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికహారం తీసుకోవాలి**

నేరేడుచర్ల, ఏప్రిల్ 8 నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఆరోవ అంగన్వాడి కేంద్రం సెంటర్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికహారం తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చని అంగన్వాడీ టీచర్ సరిత అన్నారు. పోషన్ పక్ వాడలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం రోడ్డులో గల ఆరో అంగన్వాడీ సెంట్లో లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల బరువులను చూడడంతో పాటు 2 సంవత్సరాల లోపు చిన్నారులు బరువుల పెరుగుదలకు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. కార్యక్మంలో వార్డు ఆఫీసర్ గోపోనాథ్, ఆయా పద్మ, ఆశా వర్కర్ యశోద, ఆర్పీ నాగలక్ష్మి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

గరిడేపల్లి ఏప్రిల్ 8 (నిజం చెపుతాం)పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామన్ల నవీన్ ప్రకటనలో తెలిపారు. మంగళవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల పైన భారం మోపుతుందని ఆయన అన్నారు. భారతదేశం వెలిగిపోతుంది పేదరికం లేని దేశంగా మారుతుందని కేంద్ర ప్రభుత్వం మోదీ విదేశీ పర్యటనలో మాట్లాడిన మాటలు నీటి బుడగలాగా అయ్యాయని అన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచి



ప్రజలను ఇంకొంచెం అణిచివేతకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడులకు కార్పొరేట్ శక్తులకు బడా బూర్జువా బడా భూస్వామ్య వ్యవస్థకు తలవంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అణచివేతకు గురి చేస్తుందని ఆయన అన్నారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పట్టించుకోకుండా విదేశీ శక్తులకు విదేశీ పెట్టుబడులకు తలవంచి నిత్యవసర వస్తువుల ధరలు పెంచి కార్మిక వర్గంపై మరింత భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పనులు లేక పొట్ట చేత పట్టుకొని పట్టణాలలకు పరుగులు తీస్తున్నారు. అటువంటి

పేదవారి నడ్డి విరచడమేనా మీరు చెప్పే మాటలు చేసే విధానాలు నీటి మీది బుడగలాగా అయ్యాయని ఆయన అన్నారు. నిత్య అవసరవ ధరలు పెరిగి ప్రజలు సతమతమవుతున్నటువంటి పరిస్థితులలో వంటగ్యాసు ధర పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి పరిస్థితులలో వంట గ్యాస్ ధర పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి కార్మిక వర్గాన్ని మరింత పేదరికం లోకి నెట్టివేయబడుతుందని అన్నారు. వెంటనే వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

# గోపాలపురం శ్రీ ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్ ఏప్రిల్ 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం సందర్భంగా దేవాలయంలో పూజలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# బూరుగడ్డ లక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి కళ్యాణ మహొత్సవ పోస్టలు ఆవిష్కరణ...

హుజూర్ నగర్ ఏప్రిల్ 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ శాలిమలీకంద ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి కళ్యాణ మహొత్సవాన్ని పురస్కరించుకొని, ముద్రించిన స్వామి వారి కళ్యాణ మహొత్సవ ప్రచార పోస్టర్ను దేవాలయ ప్రాంగణంలో కమిటీ చైర్మన్ ఎరగాని గురవయ్య గౌడ్, నేతృత్వంలో, పోస్టర్ను ఆవిష్కరించడం జరిగినది,ఈనెల 12 వ తారీఖున జరగబోవు,, కల్యాణోత్సవం మరియు సాంస్కృతిక ప్రభ ఏర్పాటు చేసినందున, ఇట్టి కార్యక్రమం ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఇరిగేషన్ మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి విచ్చేస్తున్నారని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరగాని నాగన్న గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీ దొంగరీ వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖమాజీ ఎంపీపీ గూడెం శ్రీనివాస్ తెలిపినారు, కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మెరిగా కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. ఈవో ఎంపి లక్ష్మణ్ రావు



ఎర్రగాని గురవయ్యగ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని బిక్షం కొత్త ప్రవీణ్, శీలం సైదులు, ఎరగాని నరసింహారావు. ఎరగాని సైదులు. ఎరగాని మధు. గోపి. గువ్వల ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం...

నేరేడుచర్ల, ఏప్రిల్ 8 నిజం చెపుతాం న్యూస్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ మాసోత్సవాల - సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పలువురు మహిళలను సన్మానించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని స్వశక్తితో మహిళలు అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పిఆర్డిఓ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ట్ ఇంచార్జిలు వీరవల్లి శ్రీలత, గెల్లి లక్ష్మి ప్రసన్న, కందిబండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణశ్రీ జ్యోతి, ప్రధాన కార్యదర్శి చెరుకు



కవిత, మాజీ అధ్యక్షురాలు కందిబం నర్మదా, మాశెట్టి నాగలక్ష్మి, విశాలక్ష్మి, –సరిత, రాజ్యలక్ష్మి, మాధవి, పద్మ తదితరులు ఉన్నారు.

# దొంగరి నిహీరా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

తుంగతుర్తి ఏప్రిల్ 8 నిజం చెపుతాం తుంగతుర్తి సిరి ఫంక్షన్ హాల్లో జరిగిన తుంగతుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మనవరాలు దొంగరి నిహిరా మొదటి జన్మదినవేడుకల్లోముఖ్యఅతిథులుగాపాల్గొనితుంగతుర్తిశాసనసభ్యుల ఎమందుల సామేలు చిన్నారులతో పాటు కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్ము జోహార్, చిలకల వెంకన్న, నరసయ్య, మల్లేష్, దాసరి శ్రీను నాగరాజు, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి ఏప్రిల్ 8 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలో పస్తాల గ్రామం లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతు రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని తెలిపారు. పండిన ప్రతి గింజల్లో రైతుల చెమట చుక్కలు ఉంటాయని గుర్తు చేసి, దళారుల చేతులో రైతులు మోసపోవద్దని కోరిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆయనతో పాటు వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- తసిల్దార్ బండ కవిత**

గరిడేపల్లి ఏప్రిల్ 8 (నిజం చెపుతాం)మంగళవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో ఉన్న సర్వారం సహకార సంఘం నందు పిపిసి సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రంను మండల పరిధిలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డు నందు మండల తహసీల్దార్ బండ కవిత పి ఐ సి. చైర్మన్ జె కమలా తో కలిసి ప్రారంభించారు. సర్వార సహకార సంఘం పరిధిలో ఉన్న రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏ గ్రేడ్ ధాన్యం 2320 రూపాయలు బి గ్రేడ్ ధాన్యం 2300 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలను సంఘ పరిధిలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రవీణ్ వ్యవసాయ శాఖ



ఏఈఓ త్రివేణి, సంఘ కార్యదర్శి తవిడ బోయిన గోపయ్య, సంఘ సిబ్బంది యడవెల్లి వెంకటేశ్వర్లు, ఉల్లెందుల సతీష్, సందీప్ రైతులు అప్పి రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

కోదాడ,ఏప్రిల్ 08 (నిజం చెపుతాం) నయా నగర్ అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ ఆడిటోరియం నందు అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ చైర్మన్ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఎమ్మెస్ కళాశాల సీఈఓ ఎస్ఎస్ రావు, బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు బాలాజీ లు పాల్గొని వేడుకలను ప్రారంభించి. మాట్లాడుతూ. పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలు పండుగలు వాటి విలువలు సంప్రదాయాలు తెలియజేస్తూ విద్యార్థులతోనే ప్రతి పండుగల వేడుకలను సంప్రదాయ రీతిలో నిర్వహించడం పట్ల



స్కూల్ యజమాన్యం నిర్వహిస్తున్న ప్రతి పండుగలకు సపోర్టుగా సహకరిస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక నృత్యాల ఆటపాటలతో ఆనందింపజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో విద్యావంతులుగా విజేతలుగా నిలిచిన వంటి విద్యార్థిని విద్యార్థులకు వారి ప్రతిభను గుర్తించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, ఫాతిమా, విజయలక్ష్మి, మమత, లావణ్య, రమాదేవి, కవిత, స్రవంతి, మన్మధ రావు, వెంకటేశ్వర్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి రజక సత్రం అభివృద్ధికి సహకరించాలి

హుజూర్ నగర్ ఏప్రిల్ 8నిజం చెపుతాం న్యూస్మట్టపల్లి రజక సత్రం అభివృద్ధికి రజక కులస్తులందరు సహకారం అందించాలని కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య అన్నారు. మంగళవారం మట్టపల్లి రజక సత్ర కమిటీ సమావేశం హుజూర్ నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మట్టపల్లి రజక సత్ర కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య మాట్లాడుతూ... మే నెలలో జరగబోయే మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని మట్టపల్లి రజక సత్రంలో అన్నదాన కార్యక్రమ నిర్వహణ, సత్రం అభివృద్ధి అంశాలు, మట్టపల్లి రజక సత్రం అభివృద్ధికి పలు సూచనలు చేశారు. కమిటీకి సంబంధం లేని కొంతమంది వ్యక్తులు మట్టపల్లి రజక సత్రం అన్నదాన ఏర్పాట్ల కోసం చందాల పేరిట వసూళ్లకు పాల్పడుతున్న విషయం మా కమిటీ దృష్టికి వచ్చిందని సత్రం అభివృద్ధికి దోహదపడే దాతలు అటువంటి వ్యక్తులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని సూచించారు. రజక సత్రం అభివృద్ధికి బీసీ కార్పొరేషన్ నుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి మట్టపల్లి రజక సత్రం కమిటీకి సహాయపడాలని కోరనున్నట్లు తెలిపారు. రజక సత్రం అభివృద్ధికి రజక కులస్తులందరు సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక



సత్రం కమిటీ గౌరవ అధ్యక్షులు సట్టు నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య, కోశాధికారి దగ్గి గురువర్మ, పొనుగోటి కోటయ్య, పొనుగోటి రంగా, చిత్తలూరి సునీత, ఇందిరాల కళమ్మ, జయమ్మ, జూపల్లి శ్రీనివాస్, కోమరాజు నాగయ్య, వద్లానపు శ్రీను, గూడెపు నాగలింగం, కోమరాజు అంజయ్య, సట్టు ఎల్లయ్య ఉల్లెందుల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య విద్యార్థికి ఎంఈఓ స్వర్ణ జ్యోతి చేతుల మీదగా లాప్టాప్ అందజేత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మణుగూరు మండలం గుట్ట మల్లారం యందు శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 6%ష్ట్ర% తరగతి చదువుతున్న హర్షిత్ ఐ ఎన్ టి ఎస్ ఓ మాథ్స్ విభాగంలో జాతీయస్థాయిలో అత్యున్నతమైన ప్రతిభ కనుపరచి గ్రాండ్ లెవెల్ ప్రైస్ గెలుపొందాడని పాఠశాల ప్రిన్సిపల్ యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు మణుగూరు ఎంఈఓ స్వర్ణ జ్యోతి చేతుల మీదుగా ఈ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ తీసుకోవడం అరుదైన గౌరవం అని తెలియజేశారు ఇలాంటి కాంపిటేషన్ ఎగ్జామ్స్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని మా పిల్లలు మాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ ఇంగ్లీష్ టాలెంట్ టెస్టులో పాల్గొని బహుమతులు గెలుపొందడం గర్వకారణంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సంస్థల ఏజీఎం జయ ప్రకాష్ కోఆర్డినేటర్ వెంకట్, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ యుగంధర్ అకాడమిక్ గ్రీన్ భాస్కర్ రెడ్డి,




సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అణగదొక్కుతున్న బీజేపీ..

**- రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి..**

**- జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశం**

బనకల్ ,ఏప్రిల్ 8. నిజం చెపుతాం:మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ కోసం సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,మధిర నియోజగవర్గం ఇంచార్జ్ శ్రావణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు...ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...ఈ సన్నాహక సమావేశం ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీలో గల కుల, మతం భేదం లేకుండా ఎలాంటి వర్గాలు లేకుండా పార్టీని ముందుకు నడిపించాలని దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు.భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్థిరత్వానికి పునాది కాగా బీజేపీ ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ పాలన కొనసాగుతోందని,రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం పై దేశం వ్యాప్తంగా ప్రజలు గట్టిగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు.శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం "జై




బాపు, జై భీమ్, జై సంవిధాన్" నినాదంతో ముందడుగు వేస్తోందని తెలిపారు.రాహుల్ గాంధీ"భారత్ జోడో యాత్ర" ద్వారా సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేసారు, గత పదేళ్లుగా రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీని పై దేశ ప్రజలు ఒకటిగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ,బీజేపీ ప్రభుత్వంపై ప్రజలకువివరించాలి అని అన్నారు. సమావేశంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బలా సౌజన్య,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మతోట జనప్రియ కుమార్,మార్కెట్ కమిటీ,ఆత్మ కమిటీ డైరెక్టర్లు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ఆయా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

# ఎర్ర శ్రీకాంత్ కు నివాళులు అర్పించిన భద్రాద్రి కొత్తగూడెం సిపిఐఎం బృందం...

భద్రాచలం ఏప్రిల్ 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలో ప్రతినిధిగా పాల్గొంటూ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ ఎం బృందం సందర్శించి నివాళులర్పించారు. మంగళవారం ఖమ్మం ఆ పార్టీ కార్యాలయంలో ఉన్న సిపిఐ పార్థివదేహంపై సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కార్మిక రంగాలలో సుదీర్ఘ కాలం పని చేసిన ఎర్ర శ్రీకాంత్ పార్టీ పట్టణ స్థాయి నుండి రాష్ట్ర కమిటీ స్థాయి వరకు ఎదిగారని అన్నారు. ఉపక కార్మిక నేతగా కార్మిక సమస్యలపై పనిచేస్తూనే పట్టణ మధ్యతరగతి ప్రజల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు ఎర్ర శ్రీకాంత్ నిర్వహించారని గుర్తు చేశారు. ఉమ్మడి కమ్మ జిల్లాలో జరిగిన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఎర్ర శ్రీకాంత్, మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలలో ప్రతినిధిగా పాల్గొంటూ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందటం దురదృష్టకరమని అన్నారు. అఖిల



భారత మహాసభ సైతం ఎర్ర శ్రీకాంత్ మృతికి సంతాపం తెలియజేసిందని మహాసభలో తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తూ మతోన్మాద బిజెపి పై రాజీలేని పోరాటాలు నిర్వహించడమే ఎర్ర శ్రీకాంత్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని వారు స్పష్టం చేశారు నివాళులు అర్పించిన వారిలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు బొల్లి వెంకటరాజు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# నూతన కమిటీ తోటి ఇసుక క్వారీలు ఏర్పాటు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చిన్నరాయిగూడెం నూతన సొసైటీ సభ్యులమైన మాపై పాత కమిటీ అయినటువంటి సభ్యులందరూ రైసింగ్ కాంట్రాక్టర్ పీవీ చారి,శ్రీకర్ కి కొమ్ముకాస్తూ నిరాధార ఆరోపణలు చేస్తూ ఇన్ని సంవత్సరాల పాత కమిటీ మాకు ఎలాంటి లాభనష్టాలను లెక్కలను చెప్పకపోగా గంట రమేష్ కాంట్రాక్టర్ మాకు సహకరిస్తున్నట్లు తనే మొత్తం గ్రామంలో వివాదాలకు కారకుడని చెప్తూ వస్తున్న పాత కమిటీ సభ్యులు ఆరోపణలు సరైనవి కావని అసలు సొసైటీ అనేది రెండు సంవత్సరాలకు ఒక అధ్యక్షుడు మారాలి అనే విధానాన్ని పక్కనపెట్టి పాత కమిటీ సభ్యులు నియంతగా వ్యవహరిస్తున్నారు. ఇలా సొసైటీలో ఉన్న సభ్యులందరినీ ఎదగనివ్వకుండా నియంతగా మారారని పాత కమిటీ సభ్యులు చేసే పద్ధతి మాకు నచ్చకనే మెజారిటీగా మేము సభ్యులమందరము ఏకమై నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ఈ విషయంలో కాంట్రాక్టర్ వారికి ఎలాంటి సంబంధం లేకున్నా ఇదంతాను వారి కనసన్నలోనే నడుస్తున్నట్టు నిరాధార ఆరోపణలు చేస్తూ గ్రామస్తులందరిని తప్పుదోవ పట్టిస్తున్నారని పైగా గంట్లా రమేష్ కాంట్రాక్టర్ను పాత కమిటీ సభ్యులు వారి కారును అడ్డగిస్తూ హడావుడి చేయాలని చూశారని పైగా వారే కారు తోటి గుద్దారని బయట ప్రచారం



చేసుకుంటున్నారు అలాంటిది అక్కడ ఎలా ఏమీ జరగలేదు ఇది పూర్తిగా అవాస్తవం. ఇది ఇలా ఉండగా గ్రామంలో మా సొసైటీ సభ్యులకుజరుగుతున్న వివాదాలకు వారు రాజకీయరంగు పులుముతూ పబ్బం గడుపుతున్నారని. చిన్నరాయిగూడెంలో జరుగుతున్న ఇసుక ర్యాంపులు ఏదైనాను మా నూతన కమిటీతో జరగాలని జరుగుతాయని ఈ విషయంపై జిల్లా కలెక్టర్, పిఓ కూడా కలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంజా లక్ష్మి, పొందే నర్మమ్మ, తెల్లం నాగమనీ, సొందే, శైలజ, తెల్లం రాధ, కుంజా, దుర్గ, మీడియం వెంకటరమణ, పాల్వంచ, సత్యామ్మ, సొందే. వెంకటమ్మ, కుంజా, సుజాత మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

**- భద్రాచలం ఐద్వా డిమాండ్**

**- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు - డి సీతా లక్ష్మి**

భద్రాచలం ఏప్రిల్ 9 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా పట్టణ కమిటీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమములో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతా లక్ష్మి జిల్లా సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి మాట్లాడుతు. బిజెపి ప్రభత్వం వచ్చిన తర్వత ప్రదాన మంత్రి మోడీ గ్యాస్ దరలు పెంచుతు మహిళాలా పై భారాలు మోపుతున్నారు అని అన్నారు. ఒక వైపు గ్యాస్ సబ్సిడీ ఇస్తాము అని చెప్తు అధి పూర్తి అమలుకకుండానే మరో వైపు గ్యాస్ ధారలు పెంచి మహిళను ఇబ్బంధి గురి చేస్తునారు. గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఇలా పెంచుకుంటూ పోతే మహిళలు అందరు ఏకం అయ్యి బిజెపి ప్రభత్వం కి బుద్ధి చెప్తారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ లు మహిళా సమస్యలను మహిళల పై పడుతున్న భారాలను మహిళలాపై జరుగుతున్నా దాడులను అరికట్టె దానిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. గౌరవనీయులు రాష్ట్ర ముక్యమంత్రి రేవంత్ రెడ్డి అదికారంలోకి వేస్తే 6 గారంటీలు ఇస్తాము అని మహిళలకు హామీ ఇచ్చి. అధికారంలోకి వచ్చాక పథకాలు మార్చిపోయారు. ప్రతి మహిళకు 2500 ఇస్తాము అని తులం



బంగారం ఇస్తాము అని ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం అని మాయ మాటలు చెప్పి మహిళలను ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు.అలాగే బస్ ల సంఖ్య పెంచాలిఅని ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని లేని యెడల పెద్ద యెతున పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా డిమాండ్ చెసింది. ఈ కార్యక్రమం లో జీ రాధ, ఎం సుబ్బలక్ష్మి , జి నాగలక్ష్మి , కే రమణ , కనక శ్రీ , ది నాగలక్ష్మి, సి యేచ్ హైమావతి, పి లక్ష్మి కాంత, ఎస్ కె చోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో.. ఎస్. యన్. పురం పంచాయతీ...

**సమస్యలను వెంటనే పరిష్కరించాలి.**

**. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు**

చర్ల ఏప్రిల్ 8 నిజం న్యూస్ )మండలం లోని సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో ని గ్రామాల సమస్యల వలయంలో విలువతాండవం చేస్తున్నాయనీ వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కమిటీ మంగళవారం డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు గ్రామాలను సందర్శించారు సత్యనారాయణపురం గ్రామంలో ఒక వీధిలో త్రీ ఫేస్ కరెంట్ కావాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు వీధిలో మూడు స్తంభాలు అవసరమని వాటిని ఇకనైనా గుర్తించి త్వరగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో రెండు సిసి రోడ్లు, పనులు చేపట్టాలని హాలో వచ్చిందా మిషన్ భగీరథ నీళ్లు కొన్ని వీధులకు మాత్రమే వస్తున్నాయనీ మిగతా వీధులకు అసలు నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు కు ప్రజలు గురవుతున్నారని ఈ సమస్యలపై అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారని సత్యనారాయణపురం పంచాయతీలోని సమస్యలను ప్రభుత్వ



అధికారులు స్థానిక ఎమ్మెల్యే పరిష్కరించే విధంగా చూడాలని లేనియెడల ప్రజలందరినీ ఐక్యత చేసి దశల వారి పోరాటాలు చేస్తామని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తాటి నాగమణి శాఖ సభ్యులు శ్యామల కాంతయ్య, ఊయిక లక్ష్మయ్య, గట్టుపల్లి కాంతమ్మ, కోరం రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టుకు ప్రాధాన్యత కల్పించ%శీ%డి

**- ఎంపిడిఓ రమాదేవి కి వినతి**

బోనకల్, ఏప్రిల్ 8, నిజం చెపుతాం:తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని ఎంపీడీవో రురావత్ రమాదేవికి మంగళవారం బోనకల్ ప్రెస్ క్లబ్-1 ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతు జర్నలిస్టులు పేద,మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కావున వారి ఆర్థిక స్థితి గతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎంపీడీవోఓ ని ప్రెస్ క్లబ్ సభ్యులతో కలసి కోరారు, అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పించాలని గతవారం క్రితం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిసి విన్నవించుకోవడం జరిగినది, కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ మొదటి ప్రాధాన్యత ఇస్తాము అని హామీ ఇవ్వడం జరిగినట్లు ఎంపీడీఓ దృష్టికి తీసుకువెళ్లారు, ఎంపీడీఓ కూడా మండల కేంద్రంలో గల జర్నలిస్టుకు మొదటి ప్రాధాన్యత కల్పించి



జర్నలిస్టులకు న్యాయం చేయాలని విన్నవించారు.వినతిపత్రం అందజేసిన వారిలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి యంగళ గౌతం, ట్రెజరర్ షేక్ బాజీ షరీఫ్,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, సభ్యులు షేక్ పెంట సాహెబ్, కొణతాలపల్లి నాగేశ్వరరావు, సుగ్గల బ్రహ్మం తదితరులు ఉన్నారు

# ఆపరేషన్ కగార్ దాడి నుండి రక్షణ పొందేందుకే.. బాంబులు

**- అమర్చా..వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి.. శాంత పేరిట లేఖ విడుదల..**

చర్ల ఏప్రిల్ 8 (నిజం న్యూస్ ) ములుగు జిల్లాలో మావోయిస్టులు సంచలన లేఖను విడుదల చేశారు. వాజేడు వెంకటాపురం కమిటీ



మావోయిస్టు కార్యదర్శి శాంత పేరిట మంగళవారం లేఖ విడుదలైంది లేఖలో ఆపరేషన్ కగార్ దాడి నుంచి రక్షణ పొందేందుకే కర్రె గుట్ట చుట్టూ బాంబులు అమర్చామని లేఖలో పేర్కొన్నారు. కర్రెగుట్ట పైకి ఎవరు రావద్దని హెచ్చరిస్తూ లేఖను విడుదలై చేసినట్లు సమాచారం.

# దానం చేసే గుణంలో ..చర్ల ముందంజు....

**- ప్రజల దాహార్తి తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ప్రారంభం..**



చర్ల ఏప్రిల్ 8 (నిజం న్యూస్ ) దానగుణంలో చర్ల మండల ప్రజల మండల ప్రజలు ముందంజులో ఉండడం అభినందనీయమని చర్ల సీఐ రాజు వర్మ అన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మంగళవారం ఉచితంగా దాతల సహకారంతో ఆర్వో ప్లాంట్ ప్రారంభించారు సీఐ రాజు వర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులకు ఆర్ఓ ప్లాంట్ ఉచిత మంచినీటి పథకం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు లీటర్ మంచినీటి బాటిల్ కొనుగోలు చేయాలంటే 20 రూపాయలు ఖర్చవుతుందని ఈ పథకం ద్వారా ప్రజలు త్రాగు నీటిని ఉచితంగా పొందవచ్చునని అన్నారు దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు దాతలు. ప్రజలు పాల్గొన్నారు

# అంగన్ వాడి కేంద్రంలో ఘనంగా అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు ప్లేట్లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవికుమార్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ((నిజం న్యూస్ )ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు హైదరాబాద్ రామంతాపూర్ పూర్ చర్చి కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అంగన్వాడీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గడ్డం రవి కుమార్ ప్లేట్లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ పుష్ప 2 సినిమా అంతర్జాతీయంగా సక్సెస్ కావడం ఆనందంగా ఉ ందన్నారు.. మునుముందు ఇలాంటి సక్సెస్ లో ఎన్నో అందుకోవాలని కోరుకున్నారు. అల్లు అర్జున్ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో అభిమానులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమానులు సాయి, దేవేంద్ర చౌదరి, నవీన్, మనోహర్, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో తనదైన ముద్ర వేసుకున్న మిత్రుడు పిట్టల నర్సింగ్ రావు, ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ( త(నిజం న్యూస్ ) ఈనాడు రిపోర్టర్ గా అనేక సంవత్సరాలు పనిచేసి తనదైన శైలిలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టుగా దివంగత పిట్టల నర్సింగ్ రావు చిరస్థాయిగా నిలిచిపోతారు అని,అదే సమయంలో మిత్రుడిగా ఆయనతో గడిపిన గుర్తులను నెమరువేసుకున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి మంగళవారం అంకుషాపూర్ లో దివంగత ఈనాడు రిపోర్టర్ నర్సింగ్ రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగింది.




# ఉప్పల్ రామచంద్రస్వామి ఆలయంలో రెండవ రోజు హనుమంతు వాహనంపై దర్శనం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 8 ( (నిజం న్యూస్) శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం, ఉప్పల్ లో, శ్రీ సీతారామ కళ్యాణ రథోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు రామచంద్ర స్వామి వారు అత్యంత వైభవంగా హనుమత్ వాహనం పైఉప్పల్ పుర వీధుల్లో స్వామి వారు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆలయ వ్యవస్థాపక అనువంశిక ధర్మకర్తల ఆధ్వర్యంలో జరిగింది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,



# ఉరుకొండ పేట గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలను పలు సూచనలుసూచించారు ఎంపీడీఓ

ఊర్కొండ న్యూస్ 8 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం , ఈరోజు ఊర్కొండపేట గ్రామ పరిధిలో ఉ పాధిహామీ పథకం క్రింద ఫార్మేషన్ రోడ్డు పనిని సందర్శించి కూలీలతో మాట్లాడి పని ప్రదేశంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, కనీస అవసరాలైన త్రాగునీరు, నీడ కొరకు టెంట్, మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఖచ్చితంగా ఏర్పాటు చేయుటకు సూచించడం జరిగింది. కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు రూ. 300/- లు కూలీ వస్తుందని, ఉదయాన్నే పనికి వచ్చుటకు, ఎండలో తిరగకుండా వుండాలని, ఎండలు ఎక్కువగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయనైనది. ఈ సందర్శనలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహ, ఏపీవో, కళమ్మ, ఎఫ్ ఎ పాల్గొన్నారు. తదుపరి ఇందురమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్ట్ గ్రామమైన నర్సంపల్లి గ్రామాన్ని సందర్శించి ఇండ్లు మంజూరు అయినా ఈరోజు వరకు కూడా పని ప్రారంభించని వారిని త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుటకు సూచనలు చేయడం జరిగింది.



# టీయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08, (నిజం చెపుతాం):- తెలంగాణ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందివర్సిటీలో మొత్తం 89 పోస్టులకు గానూ 48 మంది మాత్రమే పని చేస్తున్నారు. ఇంకా 41 ఖాళీలు ఉన్నాయి. అకడమిక్ రికార్డ్, పరిశోధనలు, విషయ పరిజ్ఞానం, బోధన నైపుణ్యం, ఇంటర్వ్యూ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. కాగా ఈ పోస్టుల్లో ఎన్ని భర్తీ చేస్తారనే విషయాన్ని ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదు.




# బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 8 ( (నిజం న్యూస్ ) ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని ఆయన అన్నారు.27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్బంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన కోరారు.రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది.. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఆయన అన్నారు.రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని ఆయన తెలిపారు. వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున విజయవంతం చేయాలి అని అన్నారు.

# డబ్ల్యు జే ఐ ప్రతినిధులను సన్మానించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ( (నిజం న్యూస్క వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మేడిపల్లి శాఖ ప్రతినిధులను బిజెపి నాయకుడు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ మేడ్చల్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి సన్మానించారు. మంగళవారం సుదర్శన్ రెడ్డిని కలిసిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు ఉగాది పంచాంగాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ కు శు భాకాంక్షలు తెలిపిన సుదర్శన్ రెడ్డి జర్నలిస్టుల కు తాను అండగా ఉ ంటానని, డబ్ల్యూ జే ఐ యూనియన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డబ్ల్యూ జే ఐ చేపట్టే కార్యక్రమాలపై అధ్యక్షుడు కూరెళ్ళ ఉపేందర్ ఏనుగు సుదర్శన్ రెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కార్యనిర్వాహక కార్యదర్శి వెంకన్న సభ్యులు కిరణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరం

**- భారత రాజ్యాంగాన్ని, అంబేడ్కర్‌ను కాపాడుకుందాం**

**- రామంతాపూర్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ( (నిజం న్యూస్ ) రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకువరంగా మారిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రామంతాపూర్‌లోని వెంకట్‌రెడ్డినగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఉ ప్పల్ నియోజకవర్గం కార్యక్రమ కో ఆర్డినేటర్ శోభారాణి ,నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారుతాయన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో హబ్సిగూడ ,రామంతాపూర్ ,చిల్కానగర్ ,ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# జై బాపు - జై భీం - జై సంవిధాన్ కార్యక్రమం ఘన విజయం





**- రాజ్యాంగం విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ వినూత్న కార్యక్రమం,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 8 ( వ )పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపురం సాయి ప్రియ కాలనీలో తుంగతుర్తి రవి కార్యాలయంలో బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో "జై బాపు %-% జై భీం %-% జై సంవిధాన్"కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ,డా.బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుని,భారత రాజ్యాంగ పరిరక్షణ పట్ల ప్రతి పౌరుడి యొక్క బాధ్యతను గుర్తుచేశారు. భారత దేశ నిర్మాణంలో వారి పాత్రను కొనియాడుతూ,సామాజిక న్యాయం, సమానత్వం,మానవహక్కులపై మాట్లాడారు.పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ,"భారత రాజ్యాంగం మన హక్కులను కాపాడే శక్తివంతమైన ఆయుధం అందరం దీన్ని గౌరవిస్తూ,ప్రజల్లో సామాజిక స్పృహ పెంచాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు.ఈ కార్యక్రమం గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని, అంబేద్కర్ సామాజిక న్యాయ దృక్పథాన్ని రాజ్యాంగంలోని విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఒక వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కార్పొరేషన్ 1 వ డివిజన్ ఇంచార్జి మజర్, 2వ డివిజన్ ఇంచార్జ్ (మహిళా అధ్యక్షురాలు)శ్రీలత భద్రు నాయక్,3వ డివిజన్ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి, 4వ డివిజన్ ఇంచార్జ్ యసారం నగేష్, 5వ డివిజన్ ఇంచార్జ్ ముదిగొండ రమేష్, 6వ డివిజన్ ఇంచార్జ్ వంగూరి పరమేష్, 7వ డివిజన్ ఇంచార్జి మోహన్, 9వ డివిజన్ ఇంచార్జ్ జంగా చారి, 10వ డివిజన్ ఇంచార్జ్ కవిడె కుమార్, 11 వ డివిజన్ ఇంచార్జ్ రంజిత్ కుమార్ రెడ్డి, 15 వ డివిజన్ ఏ బ్లాక్ ఇంచార్జ్ నాగరాజు,19వ డివిజన్ ఇంచార్జ్ సోమయ్య, 21 వ డివిజన్ ఇంచార్జ్ బండిరాళ్ల భాస్కర్, 23వ డివిజన్ ఇంచార్జ్ పవన్ గౌడ్ వెంకటేష్ గౌడ్, అంజమ్మ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ తాహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరణ



నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 08 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం నూతన తాహశీల్దార్ గా మంగళవారం హసీనా బేగం బాధ్యతలు చేపట్టారు మొగుడంపల్లి తాహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీపై తాజాగా నారాయణఖేడ్ లో బాధ్యతలు స్వీకరించారు మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని పేర్కొన్నారుం

# రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని వినతి



నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 08(నిజం చెపుతాం) ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాంపూర్ గ్రామం వద్ద ఆర్టిసి రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని శేషారెడ్డి రాంపూర్ ,సీతానగర్ గ్రామస్తులు నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ నర్సింలుకి మంగళవారం వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో చర్చించి అతి త్వరలో నే రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్...



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 ( నిజం చెపుతాం)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,ఆర్. డి. ఓ. రాంచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకొండ పేట గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలను పలు సూచనలుసూచించారు ఎంపీడీఓ



ఊర్కొండ న్యూస్ 8 నిజం చెపుతాంనాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం , ఈరోజు ఊర్కొండపేట గ్రామ పరిధిలో ఉపాధిహామీ పథకం క్రింద ఫార్మేషన్ రోడ్డు పనిని సందర్శించి కూలీలతో మాట్లాడి పని ప్రదేశంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, కనీస అవసరాలైన త్రాగునీరు, నీడ కొరకు టెంట్, మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఖచ్చితంగా ఏర్పాటు చేయుటకు సూచించడం జరిగింది. కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు రూ. 300/- లు కూలీ వస్తుందని, ఉదయాన్నే పనికి వచ్చుటకు, ఎండలో తిరగకుండా వుండాలని, ఎండలు ఎక్కువగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయనైనది. ఈ సందర్శనలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహ, ఏపీవో, కళమ్మ, ఎఫ్ ఎ పాల్గొన్నారు. తదుపరి ఇందురమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్ట్ గ్రామమైన నర్సంపల్లి గ్రామాన్ని సందర్శించి ఇండ్లు మంజూరు అయినా ఈరోజు వరకు కూడా పని ప్రారంభించని వారిని త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుటకు సూచనలు చేయడం జరిగింది.

# పాఠశాల ను తనిఖీ చేసిన కలెక్టర్



తలమడుగు ఏప్రిల్ 08(నిజం చెపుతాం ) : తలమడుగు మండలం లోని ఖోడదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ పాఠశాల లో అమలు పరుస్తున్న ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్సీ విద్య బోధన గురించి అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్సీ ద్వారా అందించే బోధనను సద్వినియోగం చేసుకుంటున్న విధానాన్ని ప్రత్యేక్షంగా చూసి పరిశీలించారు.విద్యార్థులు ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్సీ పట్ల పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు తగిన చొరవ తీసుకోని మెరుగైన విధంగా ముందుకు వెళ్లేలా కృషి చెయ్యాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# జొన్న పంట దిగుబడి నీ పరిశీలించిన కలెక్టర్





**- ఖోడద్ గ్రామం లో జొన్న పంట కోతను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షీ షా.**

తలమడుగు ఏప్రిల్ 08(నిజం చెపుతాం ): తలమడుగు మండలం ఖోడదు గ్రామం లో గల జొన్న పంటలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. వేసవి పంటలలో ఈ సంవత్సరం అధికంగా జొన్న పంటను సాగు చేశారాని రైతులు నాణ్యమైన పద్ధతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి వారు అనుకున్న దిగుబడి వచ్చే విదంగా జొన్న పంట చేతికి వచ్చే అవకాశం ఉందని అన్నారు ఈ సందర్భంగా జొన్న పంట కోస్తున్న తీరును స్వయంగా దగ్గరుండి పరిశీలించారు కోసిన జొన్న కంకులు ఎన్ని కిలోలు ఉన్నాయో తూకం వేసి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలతో దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని ఎకరానికి ఎన్ని క్వింటల్ పంట వస్తుందన్న అంచనాలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని అన్నారు.పంట కోత ప్రయోగం అనేది ఆయా ప్రాంతంలో పంట దిగుబడిని అంచనా వేయడానికి ఉపయోగించే ఒక పద్ధతి అని ఈ లెక్కన ఎంత దిగుబడిని వస్తుందో ఒక ప్రామాణికమైన తెలుస్తుందని అని అన్నారు అలాగే అతి త్వరలోనే జొన్న పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ మోహన్ సీపీవో వెంకట రమణ ఎంపిడిఓ శేకర్ మండల వ్యవసాయ అధికారీ ప్రమోద్ రెడ్డి రైతులు తదితరులు ఉన్నారు .

# జూన్ లో స్థానిక సంస్థల ఎన్నికలు ?

**స్థానిక ఎన్నికలకు 45 రోజుల డెడ్‌లైన్ ..**
**అధికారులకు సంకేతాలిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం**
**ఆలోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై క్లారిటీ**
**బిల్లులను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చేలా ఢిల్లీ వేదికగా నెలపాటు కేంద్రంతో పోరాటం**
**కేంద్రం అడ్డుకుంటే రిజర్వేషన్లపై రెండు ప్రతిపాదనలు ఒకటి: నేరుగా అమలు చేయడం..**
**రెండు: కోర్టు బ్రేకులు వేస్తే పార్టీపరంగా 42% సీట్లు**
**జూన్‌లో ఎట్టి పరిస్థితుల్లో ఎలక్షన్స్ నిర్వహించేలా ఏర్పాట్లు**
**ఇప్పటికే ఎన్నికల ఆలస్యంతో ఆగిపోయిన ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 30 ( నిజం చెపుతాం స్పెషల్ స్టోరీ)వివిధ కారణాలతో పెండింగ్‌పడుతూ వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం డెడ్‌లైన్ పెట్టుకున్నది. ఏప్రిల్1 నుంచి 45 రోజుల్లోగా నిర్వహించాలని డిసైడ్ అయ్యింది. స్థానిక సంస్థలతోపాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసన సభ, మండలిలో ఇప్పటికే ఆమోదించుకున్న రాష్ట్ర సర్కారు.. వాటిని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని భావిస్తున్నది.ఇందుకోసం కలిసివచ్చే పార్టీలు, బీసీ, ప్రజా సంఘాలతో కలిసి ఢిల్లీ వేదికగా రాబోయే నెల రోజులు అలుపెరగని పోరాటం చేసేందుకు ఆలోచన చేస్తున్నది. కేంద్రం నుంచి గ్రీన్‌సిగ్నల్‌వస్తే ఓకే.. లేదంటే నేరుగా అమలుచేయాలని, ఒకవేళ ఆ ప్రయత్నాన్ని కోర్టులు అడ్డుకుంటే పార్టీపరంగా బీసీలకు 42 శాతానికి పైగా సీట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లే యోచన చేస్తున్నది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఉన్నతాధికారులకు స్పష్టం చేసినట్టు తెలిసింది. ఏది ఏమైనా వచ్చే జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలునిర్వహించాల్సిందేనని, ఇందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సంకేతాలు ఇచ్చినట్టు ఆయా వర్గాల్లో చర్చ జరుగుతున్నది.వచ్చే నెలంతా రిజర్వేషన్ల సాధనపైనే ఫోకస్బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్పించడమే లక్ష్యంగా రాబోయే ఏప్రిల్ నెలంతా ఢిల్లీ కేంద్రంగా పోరాటం చేయాలని రాష్ట్ర సర్కారు భావిస్తున్నది. ఇందుకోసం తమిళనాడులాంటి రాష్ట్రాల సహకారం తీసుకోవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. త్వరలోనే రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలిసివచ్చే పార్టీల నేతలతో అఖిలపక్షంగా వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతోపాటు ఇతర కేంద్ర మంత్రులను కలిసి.. రిజర్వేషన్ల పెంపు బిల్లులను ఆమోదించాలని.. షెడ్యూల్ 9లో చేర్చాలని కోరనున్నారు.అలాగే, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలిసి విజ్ఞప్తి చేయనున్నట్టు చెప్తున్నారు. బీసీ రిజర్వేషన్లపై సర్కారు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నది. ఇప్పటికే సమగ్ర కుల గణన సర్వే, బీసీ కమిషన్ స్టడీ రిపోర్టులన్నీ సిద్ధంగా పెట్టుకున్నది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి అసెంబ్లీలో రెండు బిల్లులు కూడా ఆమోదం పొందాయి. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు రాజ్ భవన్‌కు చేరినట్టు తెలిసింది. రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి అంశం కేంద్రం పరిధిలో ఉండడంతో కేంద్ర ప్రభుత్వంతోనే అమీతుమీకి రాష్ట్ర ప్రభుత్వం రెడీ అవుతున్నది.ఫండ్స్‌రాక.. పల్లెల్లో నిలిచిన పనులుగ్రామ పంచాయతీల పాలకవర్గాలకు నిరుడు ఫిబ్రవరిలో గడువు ముగిసింది. ఏడాది దాటినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. సెంట్రల్ నుంచి మొత్తం రూ.1,500 కోట్లకు పైగా పెండింగ్ లోపడ్డాయి. ఎన్నికలు ముగిసి పాలక వర్గాలు కొలువుదీరితే తప్ప ఈ నిధులు వచ్చే పరిస్థితి లేదు. ఇక మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాలకు నిరుడు జూలై మొదటివారంలో, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పాలకవర్గాలకు గత నెల 26 న గడువు ముగియగా, అన్నిచోట్లా ఇన్‌చార్జీల పాలన కొనసాగుతున్నది. ఒక్కో అధికారికి ఐదారు పంచాయతీలు, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీలు ఉండడంతో వారానికోసారి కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఆయా పంచాయతీలు, మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు అటకెక్కాయి. దీంతో ప్రభుత్వంపై విమర్శలు మొదలయ్యాయి. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులపై కాంగ్రెస్ నేతల నుంచి ఎన్నికల కోసం ఒత్తిడి పెరిగిపోతున్నది. కాంగ్రెస్ పదేండ్ల తర్వాత అధికారంలోకి రావడంతో గ్రామాల్లో పార్టీ కేడర్‌కూడా స్థానిక పదవులపై ఆశలు పెట్టుకున్నది. కేడర్‌కు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీలాంటి పదవులు దక్కితే పార్టీ కూడా పటిష్టం అవుతుందనే భావనలో కాంగ్రెస్ ఉన్నది. ఇప్పటికే గ్రామాల్లో పార్టీకి, కేడర్‌కు గ్యాప్ పెరుగుతుందని ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ రిపోర్ట్ అందింది. వీటన్నింటి నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం పావులు కదుపుతున్నది.

సర్కారు ముందు 2 ఆప్షన్స్

కేంద్రం బీసీ రిజర్వేష్ల పెంపును ఎటూ తేల్చకపోతే.. 2 రకాల ప్రతిపాదనలతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఒకటి నేరుగా స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి.. ఆ మేరకు రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికలకు వెళ్లడం. దీనిపై ఎవరైనా కోర్టుకు వెళ్తే ఆ మేరకు లీగల్‌గా కూడా ఫైట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకున్నది. సమగ్ర కుల గణన సర్వే, బీసీ కమిషన్ స్టడీ రిపోర్ట్సతో ఫైట్‌చేయాలని భావిస్తున్నది.ఒకవేళ కోర్టుల నుంచి ఏదైనా స్టే వచ్చినా.. రిజర్వేషన్ల పెంపునకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చినా.. సుప్రీం కోర్టులో కొట్లాడాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఎన్నికలను మరింత ఆలస్యం చేయకుండా పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అనుకుంటున్నది. ఇదే అంశంపై ఉన్నతాధికారులకు సీఎం క్లారిటీ ఇచ్చినట్టు తెలిసింది.

# పేదలు ఆర్థికంగ నష్టపోవద్దు ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 8 (నిజం చెబుతాం ప్రతినిధి )పేదలు ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను జవాబుదారితనంతో ఉపయోగించుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు మంగళవారం రోజున ఎమ్మెల్యే నివాసంలో ముధోల్ లోకేశ్వరం మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు ఈ సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆర్థికంగా నష్టపోకూడదని ఆయన అన్నారు పేదలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉండి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు దడిగే భోజన్న సీనియర్ నాయకులు తాడేవారు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బాలల అశ్లీల విడియెలు చూసి ఇతర గ్రూప్ లకు షేర్ చేసిన వ్యక్తిఅరెస్టు

హుజూర్ నగర్ ఏప్రిల్ 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ సీఐ శ్రీ.చరమంద రాజు సీఐ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణం గాంధీ పార్క్ చౌరస్తా కు చెందిన కాల్వ శ్రీనివాస రావు తండ్రి లక్ష్మినారాయణ (48 సం.రాలు) అను అతను గత నాలుగు సం.రాల నుండి సెల్ ఫోన్ కు బానిసై, ప్లే స్టోర్ నుండి మెస్సెంజర్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని అట్టి యాప్ నందు అశ్లీల వీడియోలు చూస్తూ 2022 సం. సెప్టెంబర్ నెలలో బాలల అశ్లీల వీడియో చూడడమేగాక మెస్సెంజర్ యాప్ లో ఉన్న ఇతర గ్రూప్ లకు షేర్ చేయడంతో రాష్ట్ర సైబర్ సెక్యూరిటి అధికారులు గమనించి హుజూర్ నగర్ పిఎస్ కు పిర్యాధు పంపగా, హుజూర్ నగర్ ఎస్సై కేసు నమోదు చేసి ఈ రోజు శ్రీనివాస రావు ను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా తన తప్పు ఒప్పుకోగా, అతనిని నుండి చరవాణి, సిమ్ కార్డ్ ను స్వాదీనపర్చుకొని అరెస్టు చేసినాము. పోలీస్ వారి హెచ్చరిక: ఎవరైనా సామాజిక మాద్యమలను మంచిపనులకే ఉపయోగించుకోవాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు గాని, చట్ట వ్యతిరేక పనులకు వాడవద్దు మరి ముఖ్యంగా బాలల అశ్లీల చిత్రాలను చూడడం కానీ షేర్ చెయ్యడం కానీ నేరం. అట్టి వ్యక్తులపై సైబర్ క్రైమ్ అధికారుల నిఘా ఎప్పుడు ఉంటున్నది. కావున ఎవరు కూడా చెడు అలవాట్లకు లోనుకాకుండా, గుర్తు తెలియని వ్యక్తులు పంపించే ఎలాంటి లింక్ లు చేయకుండా, లోన్ యాప్ ల జోలికి వెళ్లవద్దు అని చూసించినారు